నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
4 మే 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల







# బాబు పర్యటనకు సర్వం సిద్ధం

**నేడు పొదిలి, 4న దర్శికి రాక**

**ఏర్పాట్లు పరిశీలించిన డాక్టర్ లలిత్, రాఘవరెడ్డి**

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు గురువారం సాయంత్రం నియోజకవర్గ నాయకులు నారపుశెట్టి పాపారావు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాగుంట రాఘవరెడ్డి, నారపుశెట్టి పిచ్చయ్య, చిట్టెం వెంకటేశ్వర్లు, దారం సుబ్బారావు, పుల్లలాచెరువు సత్యనారాయణ, కర్ణ శీను, సంగు కొండలు, మాగం సుబ్బారావు, సంగు చంద్ర, నారపుశెట్టి శ్రీను పొదిలి రోడ్‌లోని హెలీప్యాడ్ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. చంద్రబాబు పొదిలిరోడ్డులో హెలీప్యాడ్ నుంచి రోడ్ షో ఉదయం 10 గంటలకు గడియార స్తంభం వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు, దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీనియర్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్, దర్శి జనసేన ఇంచార్జ్ గరికిపాటి వెంకట్, నియోజకవర్గ నాయకులు బొట్టు రమేష్, వరకుటి నాగరాజు, బిజెపి నాయకులు మాడపాకుల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు నారాయణరెడ్డి, ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని నాయకులు కోరారు.



## మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహనతో ఉండాలి

**రెండో విడత శిక్షణలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో పనిచేసే మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘానికి కళ్లు, చెవులు వంటి వారని జిల్లాకు వచ్చిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతా అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నిర్వహించిన రెండో విడత శిక్షణలో పాల్గొని సూచనలు చేశారు. చౌరాసియా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిబంధనల ప్రకారం పోలింగ్ జరుగుతుందో లేదో మొత్తం ప్రక్రియను పరిశీలించాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లపై ఉందన్నారు. ఈ విషయంలో మైక్రో అబ్జర్వర్లు ఇచ్చే నివేదిక ఎంతో కీలకమని ఆయన చెప్పారు. మాక్ పోలింగ్ నిర్వహించే తీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మెహతా మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలో పే మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో నిర్వహించవలసిన విధులపై మిగతా 3లో



## ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

**యువతకు ఉపాధి అవకాశాలు - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**శంఖవరప్పాడు ప్రచారంలో అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి**

అద్దంకి, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని మ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని శంఖవరప్పాడులో గురువారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు ఉద్యోగం వచ్చే వరకు యువగళం నిధి ద్వారా నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15000, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, పతి మహిళకి నెలకు రూ.1,500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దివాళా తీసిన రైతాంగానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా టీడీపీ, జనసేన విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసినట్లు వెల్లడించారు. రైతులకు ఏడాదికి పెట్టుబడి సాయం కింద రూ.20వేలు అందిస్తామని చెప్పారు,తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలోని కూటమికి వ్యవసాయం, రైతుల గురించి స్పష్టమైన అవగాహన ఉందని,జగన్ అవగాహన లోపం, బాధ్యతా రాహిత్యంతో వ్యవసాయ రంగం కుదేలైంది. మళ్లీ రైతులకు పూర్వ వైభవం తేవాలన్నదే చంద్రబాబు సంకల్పం అన్నారు. అందుకే ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు అండగా







ఉండేలా హామీలిచ్చిందని అన్నారు. పాడి పంటలకు తోడుగా ఉంటామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. పంటకు తోడుగా పాడి ఉండాలని, నేడు పాడి కుటుంబ పోషణలో, పిల్లల చదువులో పెద్ద ఎత్తున తోడ్పాటు నందిస్తోంది. అలాంటి పాడి అభివృద్ధికి తోడ్పాటునందించిన ప్రభుత్వం టీడీపీయేనని, టీడీపీ హయాంలో పశువుల కొనుగోలుకు రుణాలు మంజూరు. నాణ్యమైన పాల దిగుబడికి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని తెలిపారు. టీడీపీ హయాంలో నాణ్యమైన దాణ, పశు వైద్యం, సబ్సిడీతో మందులు, గోకులాలు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటునందించారు. జగ్జీవనజ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ వినియోగం వరకు ఉచితమని నాడు ప్రతిపక్షంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కొందరికేనంటూ ఎడాపెడా చార్జీల భారం మోపుతూ జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని ఎద్దేవా చేశారు. గత తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన దళితుల 27పథకాలు రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డి దేనని అన్నారు. తెదేపా హయాంలో అంబేద్కర్ విదేశీ మిగతా 3లో

## గోవర్ధన్ రెడ్డి సన్మానించిన ప్రముఖులు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మాజీ ఎంఎల్ఏ చీరాల గోవర్ధన రెడ్డి కి టీడీపీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు గా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సందర్భ ంగా పలువురు టీడీపీ నాయకులు, టీడీపీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన రెడ్డి ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తోట నారాయణ గౌరవ అధ్యక్షులు,కళ్ళం హరినాథ్ రెడ్డి ప్రముఖ న్యాయవాది, సి ఎ చాపల సుబ్రమణ్యం, భీమా లీలా కృష్ణ ప్రముఖ న్యాయవాది మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు , వడ్లమూడి వెంకటేశ్వర్లు మాజీ పట్టణ అధ్యక్షుడు, పమిడి భాస్కరరావు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు. దగ్గుమ ల్లి ధర్మారావు మాజీ మున్సిపల్ చైర్మన్ పమిడి రవీంద్ర మాజీ సొసైటి ప్రసిడెంట్ చింతాయిపాలెం.దగ్గుమల్లీ కిరణ్ తెలుగు యువత మాజీ ప్రసిడెంట్, కూచిపూడి శ్యామ్ సుందర్ ఎస్సీ సెల్ ప్రసిడెంట్, గవిని హరిబాబు 34 వ వార్డ్ ఇంచార్జీ,చింత దేవ సహాయం మాజీ కౌన్సిలర్, శంకర్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ తోనే ఎస్సీలకు న్యాయం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఈ ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్సీలకు న్యాయం జరగలేదు అని మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఆరంబాక ఎస్సీ కాలనీలో స్ట్రీట్ కార్నర్ పాయింట్ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఎస్సీలకు అనేక పథకాలు చంద్రబాబు నాయుడు అందించారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీలను పూర్తిగా మోసం చేశారు. ఎస్సీలను ఓట్ బ్యాంకుగా వాడుకోవడం తప్ప ముఖ్యమంత్రి చేసింది ఏమీ లేదు అని ఆయన తెలిపారు. కావున జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపి ంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎంఆర్పి మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె సాంబశివరావు, వేము మోహన బాబు, వేము సోమయ్య, వేము రమేష్, ముత్తయ్య, ఈ ఊరి దుర్గాప్రసాద్, బలగాని సుబ్బారావు, దాసరి రమణ మాస్టర్, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**- బధిరుల పాఠశాల ప్రిన్సిపల్ బి. అరుణ**

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, వెదుళ్ళపల్లి సమీపం, జి బి సి రోడ్డు వెదుళ్ళపల్లి వంతెన దగ్గర ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ బి.అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికలకు ప్రత్యేకమైన హాస్టల్ ఉందని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారు పాఠశాలలో ప్రవేశానికి అర్హులన్నారు. 1వ తరగతిలో చేరేందుకు 6 సంవత్సరాల నుంచి 8 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలన్నారు. బదిలి సర్టిఫికెట్స్ అన్ని తరగతులకు ప్రవేశం ఉందన్నారు. అయితే వినికిడి లోపం ఉన్నట్లు సదరం సర్టిఫికేట్, పాఠశాల బదిలీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాసు బుక్ మొదటి పేజీ జిరాక్స్ కాపీతో తమ పాఠశాలలో సంప్రదించాలన్నారు. ఉచిత విద్య, హాస్టల్, భోజనంతో పాటు ప్రభుత్వం కల్పించే అన్ని రకాల సదుపాయాలు ఉచితంగా కల్పిస్తున్నారు, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, అత్యాధునిక సంకేతిక పరిజ్ఞానంతో చదువు నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. జూన్ 11వ తేదిలోగా ఆసక్తిగల బధిర (మూగ, చెవిటి) విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్లు 900001 3633, 94934 47237 లను సంప్రదించాలన్నారు. గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్ డెఫ్ అండ్ డం బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి..

# సాయుధ బలగాల అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో శాంతి భద్రతల పరిరక్షణకు నిష్పక్షపాతంగా, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సాయుధ బలగాల అధికారులకు సూచించారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించేందుకు కేటాయించబడిన 3 టి ఎస్ ఎస్ పి, 2 బి ఎస్ ఎఫ్ బెటాలియన్ ల సాయుధ బలగాల అధికారులతో జిల్లా ఎస్పి మే 2న గురువారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నందు సమావేశం నిర్వహి ంచి, జిల్లా నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు, అసెంబ్లీ/ పార్లమెంట్ నియోజకవర్గాల వివరాలు, ప్రస్తుతం జిల్లాలోని పరిస్థితులు, ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధుల గురించి దిశానిర్దేశం చేసారు.ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన ఓటు హక్కును ఎటువంటి భయాందోళనలకు గురికా కుండా స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉందనే భరోసాను వారిలో కల్పించాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి నగదు, మద్యం, ఇతర వస్తువులను వినియోగించే అవకాశం వుంటుంది కనుక వాటి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేలా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈవీఎం, వివిప్యాడ్ భద్రపరిచే స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకొని 24 గంటల పాటు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నియమనిబంధనలు అనుసరిస్తూ ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల అనంతరం జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు జరిగే విధంగా తమ వంతు పాత్ర పోషించాలన్నారు.ఈ సమావేశంలో బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ లు అర్.కె.భారతి, జీ.డి.సంజయ్, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ లు టి.కాసిదాస్, సీతారాం, ఏమ్.శ్రీనివాసరావు, బాపట్ల ఏ.ఆర్ డి.ఎస్.పి ఏస్.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల పాట తెలుగువారికి వరం: గండూరి వీరబ్రహ్మాం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఘంటసాల చైతన్య వేదిక 2000 లో స్థాపించి 2024 నాటికి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా బాపట్లలోని ఘంటసాల విగ్రహం కు ప్రము ఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఘంటసాల చైతన్య వేదిక రజతోత్సవ వేడుకలు నిర్వహణకు బాపట్ల ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య నివేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నేటి తెలుగునాట జరిగిన అభ్యుదయ సాంస్కృతిక ఉద్యమాలు ఘంటసాల తెలుగు సినిమా స్వర్ణ యుగ వైభవాల స్ఫూర్తితో ఘంటసాల ఘంటసాల చైతన్య వేదిక జాతీయ రజతోత్సవాలు 2024 ఎన్నికలు అనంతరం 100 కేంద్రాల్లో 2024 సంవత్సరంలో మానవుడే మహనీయుడు సాంస్కృతిక చైతన్య ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. సమకాలీన గ్లోబలైజేషన్ సమాజంలో బలమైన అభ్యుదయ భావాలతో ఘంటసాల సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్వహించడం జరుగుతుంది వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీని ఆల్ ఇండి యా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. బాపట్ల చీరాల ఘంటసాల విగ్రహాలు కేంద్రంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 25 ఘంటసాల చైతన్య సదస్సులు త్వరలో నిర్వహిస్తామ న్నారు .బాపట్ల ఆహ్వాన కమిటీ బాపట్ల జిల్లా సీనియర్ సిటి జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు జీవి బ్రహ్మాం మాట్లాడుతూ ఘంటసాల పాట తెలుగువారికి వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిసి సాయిబాబు, సీనియర్ సిటిజన్స్ బాపట్ల పట్టణ అధ్యక్షులు కె శ్రీహరి రావు, జెడ్ బాషా, బం డికల్ల బాబురావు , చిల్లా సత్యనారా యణ, చింతా కిరణ్ ,ఆర్ ఎన్ వర్మ, సూర్యనారాయణ శర్మ, రామచంద్ర రావు ,ఎం సాంబశివరావు, టీ మాణిక్యరావు, ఎన్ నాగరాజు ,పి జాన్ బాబు, గుంటూరు సురేష్, ఎస్ కే సుభాని, భాష తదితరులు పాల్గొన్నారు.

## అనగాని గెలుపు కోసం ఇంటింటికి గుడ్ మార్నింగ్ కార్యక్రమం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపల్లె శాసనసభ్యులు ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని గుళ్ల పల్లి గ్రామానికి చెందిన టిడిపి జనసేన బిజెపి నాయకులు గుడ్ మార్నింగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం నుండిఎన్నికలు జరిగే వరకు ప్రతిరోజు ఉదయం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గుడ్ మార్నింగ్ చెప్పి సైకిల్ గుర్తుకి ఓటు వేస్తే మీ భవిష్యత్తు మీ పిల్లల భవిష్యత్తు బాగుంటుంది ప్రజలకు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్య పరుస్తూ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరావు, ఎన్నారై ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉప్పాల రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, వంగర చక్రవర్తి, కోట భార్గవ్, కాటూరి ఏడుకొండలు, కాటూరి తిరుపతిరావు, మూర్ల సీతారామయ్య గౌడ్, సుభాని, మున్నా, వాక తిరుమలరావు, జంపాని శ్రీనివాసరావు, ఆకురాతి సుబ్రమణ్యం, నాగరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి





కనిగిరి, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నిర్వహించే సిద్ధం బహిరంగ సభను విజయవంతం చేయాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు అన్నారు. గురువారం కనిగిరిలోని వైసీపీ కార్యాలయంలో కదిరి బాబురావు విలేఖరుల సమావేశం నిర్వహించారు. శుక్రవారం వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాలనారాయణ యాదవ్‌లకు మద్దతుగా కనిగిరిలో పామూరు బస్టాండ్ నందు సాయంత్రం 3.గంలకు జరిగే సభలో నియోజక వర్గ ప్రజలు, కార్యకర్తలు హాజరై సిద్ధం సభను విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం పామూరు బస్టాండ్ సెంటర్లో సీఎం సభ ఏర్పాట్లను ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డితో కలిసి పర్యవేక్షించారు. బస్టాండ్ సెంటర్లో టీకొట్టు వద్ద టిఫన్ చేసిటీ త్రాగి అక్కడ ఉన్నవారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డిప్యూటీ కోఆర్డినేటర్ సుధాకర్ బాబు, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డాక్టర్ పి.మురళికృష్ణ, వాసవి సత్రాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, చింతం శ్రీను, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, షేక్ ఫయాజ్, షేక్ రహీం, ఎమ్. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవోపేతంగా సాయిబాబా వార్షికోత్సవం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక వీర రాఘవపేట లో గల శ్రీ షిరిడి సాయి బాబా 28వ వార్షికోత్సవం ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, కార్యదర్శి దివి రాంబాబు ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ మూడు రోజులు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మల్లెల కృష్ణమూర్తి సహకారంతో వేద పండితులు చేత అత్య ంత వైభవోపేతంగా అభిషేకాలు జరుగు తాయి అని కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు స్వామివారిని దర్శించుకొని అభిషేకాల్లో పాల్గొని స్వామి వారు తీర్థప్రసాదాలు సేకరించవలసింది గా కోరారు. అలాగే ఆఖరి రోజు శుక్రవా రం మూడువేల మందికి అన్నదాన కార్య క్రమం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు, శ్రీ షిరిడి సాయిసభ్యులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ సభను జయప్రదం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను విజయ వంతం చెయ్యాలని జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ పిపుని చ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారాహి యాత్ర గోడ పత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల నాలుగో తేదీన రేపల్లె పట్టణంలో ని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటా రని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థి తులు రాష్ట్ర పరిస్థితులు పై సుదీర్ఘమైన ఉపన్యాసం ఉంటుందని తెలియజే శారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు

**మొదటి పేజీ తరువాయి** విద్య పథకం ద్వారా యస్.సి విద్యార్థులను విదేశాలు పంపి చదివించడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ పేరు తీసి జగనన్న విదేశీ విద్య అని పేరు పెట్టడం. భారత రాజ్యాంగ నిర్మాత మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని తక్కువ చేయడమే అని అన్నారు. కానీ, ఇప్పుడు కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా జీతాలివ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎస్సీ సోదరులు వైకాపా ప్రభుత్వాన్ని గద్దెదింపి అందరికీ సుపరిపాలన అందించే తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు, పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్లు స్పష్టమైన అవగాహనతో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రంలో వివిధ సందర్భాలలో నిర్వహించే వివిధ కార్యకలాపాలపై ఈ సందర్భంగా వారు ప్రత్యేక వీడియోలను ప్రదర్శించి పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

# వైసిపిలోకి వలసలు

**– బాలినేని సమక్షంలో పార్టీ తీర్థం –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వైసిపిలోకి వలసలు ఊపందుకున్నాయి. పలు డివిజన్లకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసిపిలోకి చేరారు. అసెంబ్లీ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

**కబడ్డీ పాలెంలో...**

13వ వార్డు కబడ్డీ పాలెంలో టీడీపీ పార్టీకి కి చెందిన ముఖ్య సభ్యులు చవల వెంకటేశ్వర్లు, పంది ఎలీషా అంగలకుర్తి సుబ్బారావు, చంద్ర శేఖర్, దాసరి రత్నం, శీలం సుబ్బారావు, తదితర 20 కుటుంబాలు దార జంక్షన్ రావు సారద్యంలో వైఎస్ఆర్సీపీ పార్టీ 13 వార్డు నాయకులూ కట్ట సుధ, కనమల వేంకట క్రిష్ణ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. బాలినేనికి వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు పిల్లి ప్రభాకర్ రావు, పంది హెన్రీ, సందీప్, సిమోన్, పృథ్వి ఎరజర్ల రమేష్, తదితరుల పాల్గొన్నారు.

**కమ్మపాలెంలో...**

కమ్మ పాలెం, తూరుపు క్రిస్టియన్ పాలెం నుంచి టిడిపికి చెందిన 100 కుటుంబాలు బాలినేని సమక్షంలో పార్టీలోకి చేరారు. బాలినేని నివాసంలో పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పార్టీ నాయకులు యరజర్ల రమేష్, చింటూ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పాప్‌కార్న్‌తో గుండె సమస్యలు

సినిమా చూస్తున్నప్పుడో, క్రికెట్ చూస్తున్నప్పుడో సరదాగా పాప్‌కార్న్ తినాలని చాలామందికి అనిపి స్తుంటుంది. కానీ, వీటిని ఎక్కువగా తినడం మంచిది కాదంటున్నారు

వైద్య నిపుణులు.



ఏదైనా పనిలో పడితే ఎంత తింటున్నామో, ఏం చేస్తున్నామో ఒక్కోసారి పట్టించుకోం. సినిమా థియే టర్లలోనూ సినిమా చూస్తూ పాప్‌కార్న్ ఎంత తింటున్నామో కూడా పట్టించుకోం. ఇలా ఎక్కువ పాప్‌కార్న్ తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయట. నాన్‌స్టిక్ కుక్‌వేర్, ప్యాకింగ్ చేసినటు వంటి పాప్‌కార్న్ వంటి వాటిలో పెర్‌ఫ్లోరూక్టానిక్ యాసిడ్ రసాయనం ఉన్నట్లు కనుగొన్నారు. ఇలాంటి పదార్థాల ను తీసుకొనే వెయ్యి మందిపై పరీక్షలు జరిపాకే ఈ విషయం వెల్లడించారు శాస్త్రవేత్తలు. ఈ రసాయనం రక్తంలో ఎక్కువ మోతాదులో ఉన్నట్లు కనుగొన్నారు. దీనివల్ల గుండె సమస్యలు తలెత్తాయంటున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఈ పరిశోధనలు జరుగలేదట. కాబట్టి ఇది సరైన పరిశోధనా? కాదా? అని నిర్ధారించలేమంటున్నారు వైద్యులు. ఏదైనా మితంగా తింటే పర్వాలేదని సలహా కూడా ఇస్తున్నారు.

**NARENDRA VARMA RAJU VEGESANA Contesting Candidate for Legislative assembly of A.P. from Telugu Desam Party**

**Annexure - 27 - Format C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate **NARENDRA VARMA RAJU VEGESANA,** S/o **VEGESANA KRISHNAM RAJU, WB3-241, Vijaya Lakshmi Puram, 22nd Ward, Vijayalakshmi Puram, Bapatla – 522101**

Name of political Party: Telugu Desam Party (Independent candidates should write "Independent" here)

Name of Election: Assembly Election, *Name of Constituency: 92 Bapatla.

**I NARENDRA VARMA RAJU VEGESANA** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| | (A) | (B) | (C) | (D) |
|---|---|---|---|---|
| Sl.No. | FIR number with name and address of Police Station concerned | Case number with name of the Court | Section(s) of the concerned Acts/ Codes involved (Give number of the section, e.g.Section ...of IPC, etc.,) | Brief description of the Offence |
| 1 | 1) Crime No. 399/2023 of Bapatla Town PS. | Not Applicable Before the Additional Junior Civil Judge Court, Bapatla. | 506 r/w 34 IPC & Section 155(2) Cr.P.C. | The allegations that the said to have been threatened the defacto complainant by the alleged accused regarding the bills on 12-12-2023. |
| 2 | Crime No. 155/2023 of Bapatla Rural P.S. | Not Applicable Before the Additional Junior Civil Judge Court, Bapatla. | 188, 143 r/w 149 IPC | Alleged offence foisted against the alleged accused on 21-09-2023 about 4 PM at Kotha Vodarevu with regard to arrangement of Saikatha Silpam of Sri Nara Chandrababu Naidu garu. |
| 3 | Crime No. 129/2023 of Bapatla Town P.S | CC No.675/2023 Additional Junior Civil Judge Court, Bapatla | 341, 143, 505 r/w 149 IPC | The alleged offence is that on 1-5-2023 at about 5-15 PM the protestors of T.D.P. Party formed into an unlawful assembly and obstructed the Bapatla - Suryalanka Road at T.D.P. Party office, Bapatla on call of T.D.P. Party office gave slogans as Jaganasurudu Avineethi Rakshasudu and tried to burnt effigy of C.M. |
| 4 | Crime No. 90/2023 of Bapatla Town P.S | Not Applicable before the Additional Junior Civil Judge Court, Bapatla. | 151 Cr.P.C. | Said to have been that the alleged accused and others assembled in a public place. |
| 5 | Crime No. 255/2021 of Bapatla Town P.S. | Not Applicable before the Additional Junior Civil Judge Court, Bapatla | 151 Cr.P.C. | Said to have been that the alleged accused and others assembled in a public place. |
| 6 | Crime No. 186/2021 of Bapatla Town P.S. | Not Applicable before the Additional Junior Civil Judge Court, Bapatla. | 151 Cr.P.C. | Said to have been that the alleged accused and others assembled in a public place. |
| 7 | Crime No. 8/2020 of Bapatla Town P.S. | Not Applicable before the Additional Junior Civil Judge Court, Bapatla | 151 Cr.P.C. | Said to have been that the alleged accused and others assembled in a public place |
| 8 | Crime No. 252/2019 of Bapatla Town P.S. | Not Applicable before the Additional Junior Civil Judge Court, Bapatla. | 151 Cr.P.C. | Said to have been that the alleged accused and others assembled in a public place. |
| 9 | Crime No. 40/2017 of Bapatla Taluk P.S. | CC No.464/2017 before the Additional Junior Civil Judge Court, Bapatla | 147,452,353, 384,506, 109, R/W 149 IPC | The alleged offence foisted against the alleged accused and others with regarding to conducting Surya Lank Check Post Auction Dated: 10.04.2017 in that connection, the alleged accused was shown A-10 in the FIR and others and have threatened one Bonthana Subba Rao who was acting as Panchayathi secretary with dire consequences and have abetted A1 to A9 Criminally trespass into Panchayathi office after preparing to hurt LW-1 |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

## నేషనల్ కాన్ఫరెన్స్‌లో సెయింట్ ఆన్స్ విద్యార్థినుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చీరాలలో మూడవ సంవత్సరం చదువు తున్న వై.ఉమా వెంకటలక్ష్మి, ఎం.ఐశ్వర్య అనే విద్యార్థినులు ఇటీవల ఏఎమ్ రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నరసరావుపేటలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో రెండవ బహుమతి వచ్చినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏఎమ్ రెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, నరసరావుపేటలో జరిగిన 'ఇన్ సిలికో మెథడ్స్ ఫర్ డ్రగ్ డిజైన్ అండ్ డిస్కవరీ' అనే అంశంపై నేషనల్ కాన్ఫరెన్స్‌లో బి ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న ఉమా వెంకటలక్ష్మి 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ' అనే అంశంపై ఇచ్చిన ఓరల్ ప్రజెంటేషన్‌కు గాను, ఎం.ఐశ్వర్య 'మోడరన్ డ్రగ్ డెవలప్మెంట్' అనే అంశంపై ఇచ్చిన ఈ పోస్టర్ ప్రజెంటేషన్‌కు గాను, రెండో బహుమతిసాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్ వి రమణమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## బ్లాక్ మార్కెట్లో మద్యం అమ్మకాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్. పురం పట్టణంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ప్రస్తుతం ఎన్నికల సీజన్ కాబట్టి సిబ్బంది ముందుగానే కేసుల కొలది మద్యాన్ని పక్కదారి పట్టించి బ్లాక్ మార్కెట్లో అధికధరలకు విక్రయిస్తూ మందుబాబులపై ఆర్థికభారం మోపుతూ పలు ఇబ్బందులకు గురి చేస్తున్న సెబ్ అధికారులు స్థానిక పోలీసులు పట్టించుకోకుండా మౌనపాత్ర వహించడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ కాబట్టి సిబ్బంది ముందుగానే వివిధపార్టీలకు చెందినవారికి ఒప్పందాలు చేసుకుని బ్లాక్ మార్కెట్‌కు మద్యం తరలించి మందుబా బులకు నాసిరకం మందు బాటిళ్లు ప్రభుత్వం నిబం ధనలని చెప్పి రెండేసి సీసాలు విక్రయిస్తూ మధ్యాహ్నానికి సరుకు లేదు అంటూ మద్యంషాపుల వద్ద సిబ్బంది చెప్పడం మందుబాబులు బ్లాకులో అదనపు ధర చెల్లించి తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఇతర గ్రామాలకు చెందిన అమాయకులకు అదనంగా మద్య ంబాటిళ్లు విక్రయించడం స్థానిక పోలీసులకు సమా చారం ఇవ్వడం ఎటువంటి కేసులులేకుండా సెటిలు మెంట్ చేయడం నిత్యంపరిపాటి అయింది. ఎన్నికల కమీషన్ జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మ ద్యం అక్రమాలను నియంత్రించాలని పలువురు కోరుతు న్నారు.

## ఆనంద్ బాబు,కృష్ణ ప్రసాద్ ల విజయం కోరుతూ చావలి లో ఇంటింటి ప్రచారం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం,చావలి గ్రామం లో గురువారం 119 బూత్ పరిధిలో సూపర్ 6 కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ను వివరించడం జరిగింది. ప్రతి ఇంటి వద్ద మహిళలకు మేనిఫెస్టో వివరాలను బూత్ కన్వీనర్ లంకోజి మల్లేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం,జనసేన నాయకులు పాల్గొన్నారు.గోపాలం త్రినాథ్,లంకోజీ మల్లేశ్వర రావు,వెలివెల ఉపేంద్ర, లంకోజీ శ్రీనివాసరావు(శ్రీను),దాసరి శ్రీను,గోపాళం వంశీ , సుబ్బారావు,సాయి కృష్ణ,చిన్న రెడ్డీయ్య, రాజకు మార్, తోట వెంకట సుబ్బారావు(వెంకటసుబ్బయ్య) తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ.వి.ఎంల మేనేజ్ మెంట్, ఎన్నికల నిర్వహణ, వాటికి సంబంధించిన నివేదికల రూపకల్పనపై పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు పూర్తి స్థాయి అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని వీరికి గురువారం చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక రిటర్నింగ్ ఆఫీసరైన జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ విడత శిక్షణా కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందురోజు డిస్ట్రిబ్యూషన్



సెంటర్‌లో పోలింగ్ సామగ్రిని తీసుకునేటప్పటినుండి పోలింగ్ ముగిశాక వాటిని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించేంతవరకు పాటించాల్సిన నిబంధనలపై తరగతులలో అవగాహన కల్పించామన్నారు. ఈ విషయాలపై ఎన్నికల సంఘం రూపొందించిన వివిధ వీడియోలను కూడా తరగతి గదులలో ఉన్న టి.విలలో ప్రదర్శించి వారికి వివరించామన్నారు. ఆయా విషయాలలో సందేహాలు ఏమైనా ఉంటే మాస్టర్ ట్రైనర్‌ల ద్వారా నివృత్తి చేశామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సమాంతరంగా ఇలాంటి శిక్షణా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విధుల నిర్వహణలో అవసరమైన అన్ని సదుపాయాలని వీరికి కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఉపయోగించే ఈ.వి.ఎం.ల కమిషనింగ్ ప్రక్రియ చేపడతామని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వెంట ఆ నియోజకవర్గంలోని ఏ.ఆర్.ఓ.లు ఉన్నారు. అనంతరం పి.ఓ.లు, ఏ.పి.ఓ.లతో కలిసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ భోజనం చేశారు.

## సచివాలయ సిబ్బందిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయండి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామ సచివాల సిబ్బందిపై ఎన్నికల కమిషన్‌కు వల్లూరు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేయాలని కొండేపి శాసనసభ్యులు, కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు ఎస్సీ కాలనీలో గురువారం ఎమ్మెల్యే స్వామి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా వల్లూరు ఎస్సీ కాలనీలో ప్రజలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వలన పింఛన్లు ఆపి వేయడం జరిగిందని దీనికి కారణం చంద్రబాబు అని సచివాలయ సిబ్బంది తమకు తెలిపారని ఎమ్మెల్యే స్వామికి తమ ఆవేదనను తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ విషయంలో తమ ప్రభుత్వం ఒకటవ తారీఖునే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారునికి చెల్లించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు,



రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిందని తెలిపారు. ఒక సచివాలయ ప్రభుత్వ ఉద్యోగి పింఛనుదారులు వద్ద చంద్రబాబునీ గురించి మాట్లాడటం మంచి పద్ధతి కాదని దీని మీద సంబంధిత ప్రభుత్వ ఉద్యోగి మీద చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు పింఛను లబ్ధిదారులు స్టేట్మెంట్ ఆధారం చేసుకుని ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ స్వామి తన వ్యక్తి గత సిబ్బందికి ఆదేశించారు.

## వైకాపా ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి అని మరలా వైసిపిని ఆదరించి వైసిపి అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌లను ఫ్యాను గుర్తుపై ఓటువేసి గెలిపించాలని జడ్పిటిసి మేకల శ్రీనివాసు లు యాదవ్, పలువురు నాయకులు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం రాత్రి మండలం లోని ఆర్.కె.పల్లె పంచాయ తీలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకు లు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సంద ర్భంగా పంచాయితీ పరిధిలో ఇంటింటికి తిరిగి వైసిపి సంక్షేమప్రభుత్వ స్థాపనకు ఎమ్మెల్యే గా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఆశీర్వదించి గెలిపించాలని ఇటీ వల వైసీపీ అధిష్టానం జగనన్న ప్రకటించిన మ్యానిఫెస్టోలో పథ కాలు వివరించి సంక్షేమరంగానికి పెద్దపీ ట వేశారని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటువేసి వైసిపి అభ్య ర్థులు చెవిరెడ్డి, దద్దాలను ఆశీర్వదించి గెలిపించా లని తెలిపి వైసీపీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందించారు. ఈ కార్యక్ర మంలో పలువు రు ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న జగన్ రెడ్డిని ఇంటికి పంపడమే కూటమి లక్ష్యం

రేపల్లె మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరం చేసిన జగన్ రెడ్డిని ఇంటికి పంపడమే కూటమి లక్ష్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. సైకో పాలల్లో రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రానున్న 10 రోజులు పాటు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. యువతకు, మహిళలకు అద్భుతమైన పథకాల ద్వారా చేయూతను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కూటమి సైనికులు నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పరిపాలన వికేంద్రీకరణ మూడు రాజధానుల



పేరుతో ప్రజలను మోసం చేస్తూన్న జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని ధ్వజమెత్తారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తుం దన్నారు. అనంతరం నిజాంపట్నం మండలం చెక్కవారి పాలెం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు రాగం శ్రీనివాసరావు, లంకోజి రాఘవయ్య, ఈమని సాంబశివరావు, డేగల స్వామియేలు, రాగం శ్రీనివాసరావు, కోడె కోటేశ్వర రావు, శిగిరిశెట్టి శ్రీనివాసరావు, జడవల్లి గోపి, మిరియాల సాంబయ్య, మిరియాల రాంబాబుతో పాటు 30 కుటు ంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెం కట సుబ్బయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టిన బీజేపీ

నగరం, మేజర్‌న్యూస్ : యావత్ దేశ సంపదను ఆదాని, అంబానీలాంటి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టిన, మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టి సంఘ విద్రోహ శక్తిగా మారిన, ఆంధ్రప్రదేశ్‌ను దగాచేసిన మోదీ బీజేపీ ప్రభుత్వాన్ని, ఆ పార్టీ ప్రత్యక్ష, పరోక్ష మిత్రులైన టీడీపీ, జనసేన, వైఎస్సార్‌సీపీలను తిరస్కరించాలని భారత బచావో జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ఆంధ్రప్రదేశ్ కమిటీ చైర్మన్ చిగురుపాటి భాస్కరరావులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన శాంతి నికేతన్ యూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయోద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని అంతస్తులోను, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుతూ ప్రజలందరి మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తూ సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా భారతదేశాన్ని నిర్మించుకోవాలని, కుల మత



భాష ప్రాంతాలకు అతీతంగా మన పూర్వీకులు నిర్ణయించుకున్నారన్నారు. 1857 నుంచి 100 సంవత్సరాలపాటు ఎన్నో పోరాటాలు చేసి లక్షలాది మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న భారత్ దేశం కనుమరుగయ్యే ప్రమాదం పొంచివుందని హెచ్చరించారు. ఫలితంగా 2014 తర్వాత 10 సంవత్సరాల బీజేపీ మోదీ పాలనలో అన్ని రంగాల్లో తిరోగమన దశలో ప్రయాణించటంతో సమ్మిళిత దేశాన్ని కాపాడుకునేందుకు భారత బచావో ఏర్పడిందన్నారు. మోదీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని, 10 సంవత్సరాలు ప్రత్యేక హెూదా ఇస్తామని ప్రకటిస్తూ మన ముఖంపై చెంబుడు నీళ్ళు, గుప్పెడు మట్టి కొట్టారని ఎద్దేవా చేశారు. ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేస్తామంటూ బీజేపీ ప్రభుత్వం పలు దఫాలుగా ప్రకటించారని, పోలవరం నిధుల్లేవు, ప్రత్యేక రైల్వే జోన్ ఊసేలేకపోయినా మన రాష్ట్రం నుంచి ఎన్నుకోబడ్డ 25 మంది లోక్‌సభ సభ్యులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు బీజేపీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని మండిపడ్డారు. మణిపూర్ రాష్ట్రంలో స్త్రీలు అత్యాచారాలకు లోనై నగ్నంగా ఊరేగించటం దారుణ సంఘటనగా ఖండిస్తూ, దీనిపై మాట్లాడని మోదీ భేటీ బచావ్ అంటే ఇదేనాఅంటూ, ఇలాంటి వ్యక్తిని మరలా ప్రధాన మంత్రిని ఎందుకు చేయాలం టూ వారు ప్రశ్నించారు. భారతదేశానికి పొంచివున్న పెనుముప్పు నుంచి ఆంధ్రప్రదేశ్‌ను రక్షించగలిగే ఏకైక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి మాత్రమేనన్నారు. మే 13న జరగనున్న రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలైన సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్), విసికె పార్టీల అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గూడూరు సీతామహాలక్ష్మి, కోలా నవజ్యోతి, చెల్లి రత్నశ్రీ, బొర్రా గోవర్ధనరావులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చూసి అండగా నిలవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అందించిన సంక్షేమాన్ని చూసి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులకు అండగా నిలబడాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు కోరారు. గురువారం మండల పరిధిలోని కైతేపల్లి,సోడాయపాలెం, విశ్వేశ్వరం, సింగుపాలెం, నల్లూరి పాలెం పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటమే కాకుండా అన్ని రకాలుగా గ్రామాలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు.ఈబిసి నేస్తం,కాపు నేస్తం తదితర పథకాలు ద్వారా అగ్రవర్ణాలలోని పేదలకు సంక్షేమ ఫలాలు అందించారన్నారు.వాలంటీర్ వ్యవస్థ,రైతు భరోసా,నాడు నేడు,వంటి కార్యక్రమాలతో జగనన్న ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.మహిళలకు ఇళ్ల పట్టాలు,డ్వాక్రా రుణమాఫీ, ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర, రైతులకు పథకాలు, విద్యార్థులకు అమ్మఒడి,వసతి దీవెన,విద్యాదీవెన వంటి పథకాలు అందించిన ఘనత జగనన్న కే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకొనే బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా డాక్టర్ ఈవూరు గణేష్ ను ఎంపీగా నందిగం సురేష్ ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గణేష్ మాట్లాడుతూ మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలిస్తే రెట్టింపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తామన్నారు.ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు, జిల్లా పరిషత్ సభ్యులు బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, నియోజకవర్గ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, సర్పంచులు ఎంపిటీసీలు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యానాదుల మద్దతు ఎన్డీఏ కూటమికే

**- తిరువీధుల శంకర్ ప్రసాద్**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని అడవి పంచాయతీ పరిధిలోని తిరువీధుల సాంబయ్య యానాది కాలనీ యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ పర్యటించి యానాది కుటుంబాల పరిస్థితులు పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని ఎలక్షన్ తరువాత వారి ఇళ్ల స్థలాలు, కరెంట్, లోన్స్, ఆధార్ కార్డులు లాంటి సమస్యలను పరిష్కరించుకుందాం.గత 5 సంవత్సరాలలో యానాదులు ఆర్థిక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు యానాది హక్కుల పోరాట సమితి యానాది ప్రజలు కొరకు, వారి ఉనికి కొరకు ఎన్ డి ఏ కూటమి అయిన జనసేనా, బిజెపి, టిడిపి బాపట్ల ఎంపి అభ్యర్థైన తేన్నేటి వెంకట కృష్ణ ప్రసాద్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం. అదే విధంగా ఎన్ డి ఏ కూటమి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడును సిఎం చేసుకుని యానాదుల చిరుకాల కోరిక అభివృద్ధి, యానాది కార్పొరేషన్ ను, ఇతర నామినేటెడ్ పదవులను సాధించుకొనుటకు ఎన్ డి ఏ కూటమికి మద్దతు పలుకుదామని యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో గున్నం రవి, ఏసమ్మ, రావూరి సేమతమ్మ, గున్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ కు ఓటు వేయండి స్వర్ణాంధ్రకు బాట వెయ్యండి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ కు బాటలు వేయాలని మాజీ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నక్కా ఆనందబాబు తనయుడు, డాక్టర్ అఖిలేష్ బాబు అన్నారు.గురువారం మండల కేంద్రమైన భట్టిప్రోలులో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 23 వ రోజు అయిన గురువారం భట్టిప్రోలు మెయిన్ దళితవాడ,పి బ్ల్యాడి కాలువ కట్ట,సాధన మండలి ,రైల్వే స్టేషన్ యేరియా లలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. పలుచోట్ల అఖిలేష్ బాబుకు,టిడిపి శ్రేణులకు పలువురు మహిళలు హారతులు ఇచ్చి నుదుట తిలకం దిద్ది దీవించారు.ఈ సందర్భంగా అఖిలేష్ బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి నక్కా ఆనందబాబును,బాపట్ల ఎంపీ అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ అధికారి తెన్నేటి కృష్ణ ప్రసాదులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు రూ 10 వేలు అవ్వా తాతలకు రుణాలు రూ 4 వేలు దివ్యాంగులకు రూ 6 వేలు మహిళలకు నెలకు రూ 15 వందలు.



ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం. నిరుద్యోగులకు నెలకు రూ 3 వేలు,తల్లికి వందనం కింద రూ 15 వేలు రైతన్నలకు ఏటా రూ 20 వేలు పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా అందించటం జరుగుతుందన్నారు. ప్రతి మహిళకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ ప్రవేశపెట్టడం జరుగుతున్నదన్నారు.ప్రతి ఏటా 20 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ లు ప్రవేశపెట్టడం, భూ హక్కు చట్టం రద్దు,బీసీ రక్షణ చట్టం,చేనేత కార్మికులకు మగ్గం ఉంటే 200, మరమగ్గాలు ఉంటే 500 యూనిట్లు ఉచిత విద్యుత్,కరెంటు చార్జీల పెంపు ఉండదన్నారు.ప్రతి పేదవానికి రెండు సెంట్లు స్థలం,పెళ్లి కానుక కింద లక్ష రూపాయలు,విదేశీ విద్య ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. రంజాన్,క్రిస్మస్, సంక్రాంతి పండుగ కానుకలు తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ తనయ తెన్నేటి రమ్య కృష్ణ,అరుణ్,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా నాయకులు బట్టు మల్లికార్జునరావు,యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర్రావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,వంగర వీరయ్య, కటకం కుమారస్వామి,డొక్కు శ్రీనివాసరావు లు, జంగం శ్యాంసన్, కంభం సుధీర్,ఇబ్రహీం బేగ్,ఉక్కడాల ఆనంద్, జనసేన నాయకులు యర్రంశెట్టి రవీంద్ర,యర్రంశెట్టి శంకర్,ఓబులశెట్టి రాంబాబు,పోతన శివనాగేశ్వరరావు, వేల్పూరి వెంకటరావు,వేల్పూరి నాగేశ్వరరావు,పోకూరి సురేంద్ర,లంకా మురళి,బలిజేపల్లి అర్జునరావు,లంకా ప్రసాద్,ఆదిన బసవపున్నయ్య,ఆదిన తాండవకృష్ణ, బడుగు సాంబశివుడు,కుక్కల గోపి,కుంచే శంకరరావు, నాగిశెట్టి సుబ్బారావు. ఆలా నాగేశ్వరరావు,భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మతతత్వ బీజేపీ పార్టీని తరిమికొట్టాలి: బాపట్ల ఎంపీ అభ్యర్థి జెడి శీలం

- మోడీతో రాజ్యాంగ సంస్థల నిర్వీర్యం
- దేశ ఐక్యత కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

రేపల్లె, మేజర్‌న్యూస్: దేశ సమగ్రతకు, ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తూ౾%రాక్షస శక్తిగా అవతరిస్తున్న బీజేపీని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒక వేదికపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడ్డారని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జెడి శీలం తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తుందని ఆరోపించారు.బీజేపీ ప్రభుత్వ విధానాలు దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. బీజేపీ వెనుక ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చే ఓ ఫాసిస్టు సిద్ధాంతం ఉందన్నారు. దేశంలో హిందు రాజ్య స్థాపన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం మతాల మధ్య విభేదాలు సృష్టిస్తుందని విమర్శించారు. సమానత్వాన్ని రూపుమాపి సనాతన మనుధర్మాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డుతొలగించుకుంటే మనుధర్మాన్ని స్వేచ్ఛగా అమలు చేయాలనేదే బీజేపీ వ్యూహంగా పేర్కొన్నారు. రాజకీయ పార్టీలన్నింటినీ నిర్వీర్యం చేసి



నియంతృత్వ రాజ్యంలా దేశాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని హెచ్చరించారు. ఆర్థిక దోపిడీని విశృంఖలం చేసేందుకు పూనుకుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేసే చర్యలు చేపట్టిందన్నారు. వాక్స్వాతంత్ర్యాన్ని హరించేలా బీజేపీ వ్యవహరిస్తోందని, బీజేపీని ఓడించడం ద్వారా దేశ ఐక్యత సాధ్యమన్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ మన రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రకటించిన మోడీ, ప్రధాని అయిన తర్వాత మన ముఖాన చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి ఇచ్చారని ధ్వజమెత్తారు. 32 మంది యువకులు ప్రాణ త్యాగాలు చేసే సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేసి తీరుతామని ఒకటికి పది సార్లు ప్రకటించటం దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పోలవరానికి నిధులు, ప్రత్యేక రైల్వే జోన్ అంశాలు గాలికి వదిలేసారని విమర్శించారు . టీడిపి, వైసిపి పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రుల ప్రయోజనాలను బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టడం సిగ్గుచేటు అన్నారు. నిరంకుశ పాలన సాగిస్తున్న సంఘ విద్రోహ, మతతత్వ బీజేపీ ప్రభుత్వానికి ఈ రెండు పార్టీలు మద్దతు ఇవ్వడం విచారకరం అన్నారు. బీజేపీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి,ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ శక్తులను ఓడించాలని, అందుకోసం పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రేపల్లె మండలంలోని 20 గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని చేశారు. పతి ఇంటికి వెళ్లి ఇండియా కూటమి ప్రజల కోసం ముద్రించిన సంక్షేమ కార్యక్రమాలతో ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ సిపిఐ నాయకులు నాగాంజనేయులు, గోట్టుముక్కల బాలాజీ, డాక్టర్ గోపీనాథ్, చిగురుపాటి భాస్కర్ రావు గూడూరి సీతామహాలక్ష్మి, రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించండి లౌకికతత్వం ను కాపాడండి: చిగురు పాటి

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ ఫస్ట్ లైన్ బాపట్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ భారత్ బచావో సంస్థ చైర్మన్ చిగురు పాటి భాస్కరరావు మాట్లాడుతూ ప్రజాస్వామిక మేనిఫెస్టో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి దాని మిత్రపక్షులుగా ఉన్న కమ్యూనిస్టు, విసీ కే పార్టీల అభ్యర్థులకు ఓటేయండి. మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టి సంఘవిద్రోహి శక్తిగా మారిన ఆంధ్రప్రదేశ్ను దగా చేసిన మోడీ బిజెపి ఆ పార్టీ ప్రత్యక్ష పరోక్ష మిత్రులు టిడిపి జనసేన వైఎస్ఆర్సిపి లను ఓటు హక్కుతో తిరస్కరించమని పిలుపునిచ్చారు. భారత్ బచావో జాతీయ వైస్ చైర్మన్ డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా దారుణమైన అన్యాయం చేసింది. 2014 ఎన్నికల సమయంలో పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రకటించిన మోడీ ప్రధాని అయిన తర్వాత మన ముఖాన చెంబుడు నీళ్లు మట్టి కొట్టారని 32 మంది యువకులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేసి తీర్థమని ఒకటికి పది సార్లు ప్రకటించారు పోలవరానికి నిధులు సరిగ్గా ఇవ్వలేదు ప్రత్యేక రైల్వే జోన్ గంగలో కలిపారు




అయినప్పటికీ 2014 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రజల చేత ఎన్నుకోబడిన వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారు. నిరంకుశ పాలన సాగిస్తున్న సంఘ విచ్చిన్న దేశద్రోహ బీజేపీ ప్రభుత్వానికి ఈ రెండు పార్టీలు అన్ని విషయాల్లో మద్దతు ఇవ్వడం అత్యంత విషాదకరం ఇప్పటికే ఆ రెండు పార్టీలు అదే బాటలో ఉన్నాయి అన్నారు. మరో సభ్యురాలు గూడూరి సీతామాలక్ష్మి మాట్లాడుతూ ఈ పెనుముప్పు నుండి భారతదేశాన్ని దౌర్భాగ్య స్థితి నుండి ఆంధ్రప్రదేశ్ రక్షించగలిగిన ఒకే ఒక రాజకీయ శక్తి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమి మాత్రమే. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేస్తామని ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ రికమండేషన్ ప్రకారం ధరలు నిర్ణయిస్తామని గ్రామీణ ఉపాధి పథకం సంవత్సరానికి వందరోజులు తాగకుండా అమలు చేస్తూ రోజు వారి కూలీ 400 రూపాయలు చెల్లిస్తామని యువత వ్యతిరేక అగ్ని పథకం రద్దు చేస్తామని అటవీ చట్టం 2006 కచ్చితంగా అమలు చేస్తామని వివిధ మతాల ప్రజల పౌరుసృతిలో కలగజేసుకోమని క్రోని క్యాపిటలిజం అనుసరించబోమని రాష్ట్రాలతో సంప్రదింపులు సహకారంతో పరిపాలన సాగిస్తామని ఇలా అనేక ప్రజాస్వామ్యక వాగ్దానాలను ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు సీపీఐ,సిపిఎం,విసికె పార్టీల అభ్యర్థులను గెలిపించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ఓటర్లందరికి భారత్ బచావో విజ్ఞప్తి చేస్తున్నది అందుకోసం అకుంఠిత దీక్షతో కృషి చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ ముఖ్యంగా అన్ని కుల మత సమూహాల వర్గాల యువతి యువకులందరకు భారత్ బచావో జాతీయ ఆంధ్ర ప్రదేశ్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంటా అంజిబాబు, పట్టణ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజ్, భారత్ బచావో సభ్యులు చెల్లి రత్నశ్రీ, కోళ్ల నవీజ్యోతి అందే.శమ్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### - గొట్టిపాటి లక్ష్మి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం ఇవ్వండి దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మండలంలోని ఇండ్ల చెరువు భూమనపల్లి రుద్రసముద్రం రామాపురం లక్ష్మీపురం పోలేపల్లి గ్రామాల్లో దర్శి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పమిడి రమేష్‌తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొనకొండ మండలంలో ప్రధానంగా తాగునీరు, విద్య, వైద్య రహదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. జగన్‌కు ఐదేళ్ల అధికారమిస్తే రాష్ట్రాన్ని 20 సంవత్సరాల వెనక్కి తీసుకెళ్లారన్నారు ప్రశ్నించిన వారిని కొట్టడం కేసులు పెట్టడం తప్ప పాలన చేసింది ఏమీ లేదని అన్న ఎద్దేవా





చేశారు. ఇప్పటికైనా ప్రజలు గ్రహించి చంద్రబాబునాయుడుకి మద్దతు పలకాలన్నారు. పేద ప్రజల కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తారని చెప్పారు. చంద్రబాబు మహిళల పక్షపాతేనే మేనిఫెస్టోలో కూడా వారికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించారన్నారు. ఇక్కడ ప్రాంతంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉన్నారని దొనకొండ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు తమ కుటుంబం గత 40సంవత్సరాలుగా ప్రజల సేవకే అంకితమైందన్నారు. మీ ఇంటి ఆడపడుచుగా మీ వద్దకు వస్తున్నానని ఆదరించి ఆశీర్వదిస్తే దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో మంగళహారతులతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ శివ కోటేశ్వరరావు, దుగ్గెంపూడి చెంచయ్య, కొమ్మతొట్టి సుబ్బయ్య, వీరపునేని వెంకన్న చౌదరి, శృంగారపు నాగ సుబ్బారెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, వల్లపునేని వెంకటస్వామి, వడ్లమూడి చెన్నయ్య, విప్పర్ల లక్ష్మీనారాయణ, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, తోట కోటేశ్వరరావు, వేగినాటి అల్లూరయ్య, తోట వెంకటేశ్వర్లు, విప్పర్ల వెంకట్రామయ్య, కామేపల్లి చెంచయ్య, మన్నెం గాలయ్య, వల్లపునేనీ కేశవ, కందుల నారపురెడ్డి, రాచగొర్ల వెంకటయ్య, విప్పర్ల రమణయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎం.ఏ రమణ కిషోర్, షేక్ షబ్బీర్







పొదిలి ,మేజర్ న్యూస్ : బార్ అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎంఏ రమణ కిషోర్ ,ప్రధాన కార్య దర్శిగా షేక్ షబ్బీర్ ,ఉపాధ్య క్షులుగా మాతంగి రాంబాబు ,మహిళా ప్రతినిధిగా గాదే సుజాత, సహాయ కార్యదర్శిగా గాలి ముట్టి పెద్దయ్య, కోశాధికారిగా టి రామ్మోహన్ రావు లైబ్రేరియన్ గా ,పి వి ఎస్ రాఘవరావు, క్రీడలు ,సంస్కృతిక కార్యదర్శిగా షేక్ నాయబ్ రసూల్,లను ఎన్నుకున్నారు. అలాగే బార్ అసోసియేషన్ సభ్యునిగా సిహెచ్ ప్రవీణ్ కుమార్ ,సలహా కమిటీ సభ్యులుగా బి సురేష్ కుమార్, గుద్దేటి సుబ్బారావు, శ్రీపతి శ్రీనివాసరావు, ఉడుముల లక్ష్మీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కమిటీని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# పేదల జీవన ప్రమాణాన్ని పెంచాలి

## - యద్దనపూడిలో కూటమి అభ్యర్థి ఏలూరి ఎన్నికల ప్రచారం





యద్దనపూడి, మేజర్‌న్యూస్: పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో కూటమి ఆధ్వర్యంలో అద్భుతమైన మేనిఫెస్టోకు రూపకల్పన చేశామని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గురువారం యద్దనపూడిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తెలుగు మహిళలు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రజానాయకుడికి దిష్టి తీస్తూ హారతి ఇస్తూ వేద పండితుల ఆశీర్వచనాలతో ఘన స్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వ అరాచకాలకు దాష్టికమైన పరిపాలనకు విసిగి వేసారిన యద్దనపూడి గ్రామ సర్పంచ్ వలేరు రేణుక వారి భర్త వలేరు బాల కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ రాయిపాటి శ్రీరామ్మూర్తి, వార్డు మెంబర్లు జాగర్లమూడి నాగేశ్వరరావు, నల్లమద్ది వెంకట్రావు గ్రామానికి చెందిన మరో 100 కుటుంబాలు గొట్టిపాటి రాంబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి ఏలూరి సాంబశివరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏలూరి మాట్లాడుతూ దుర్మార్గపు అవినీతి పరిపాలన వల్ల సర్పంచుల హక్కులు హరించడం వల్ల పంచాయతీలకు వచ్చే నిధులను దారి మళ్లించిన ఈ ప్రభుత్వం వల్ల దగా చేయబడ్డ సర్పంచులు ప్రజలు ఏకమై ఈ దగా ప్రభుత్వాన్ని అంతముందించేందుకు మీ ఓటు తో ఇంటికి పంపించాలన్నారు ప్రజలందరూ అభివృద్ధిని మన భవిష్యత్తుని కోరుకునే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు రైతాంగం అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి రైతుల స్థితిగతులను మారుస్తామన్నారు. రాష్ట్టానికి పర్యాచరులో ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి, సీనియర్ నాయకులు రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొట్టిపాటి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు

పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు . మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన



కామేపల్లి వీరరాఘవయ్య, స్వామి, సుమన్, రాయపూడి, స్వామి, వాసు మరియు 20 కుటుంబాలు లు గురువారం ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు. వాళ్లందరికీ ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండమంజులూరు గ్రామానికి చెందిన సందిపోగు జాన్, సందిపోగు సత్యవర్ధన్,సందిపోగు పెద యాకోబు, పవన్,ఇర్మియా,కొమ్మూరి



జాన్, కమలాకర్ మరియు 20 కుటుంబాలు వైసిపిని వీడి ముప్పవరంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు . నూతనంగా పార్టీలో చేరిన వారందరికి కండువా కప్పి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

### - రాష్ట్రాభివృద్ధికి టీడీపిని ఆదరించండి :డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో టీడిపి లోకి వలసలు కొనసాగుతున్నాయి. కనిగిరి నియోజకవర్గానికి చెందిన బధిరులు గురువారం టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని కలిసి సంఘీభావం తెలియజేశారు. సీ.ఎస్.పురం మండలం వెంకటాయచెరువు గ్రామానికి చెందిన 21 కుటుంబాలు వైసీపి వీడి టీడీపి ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వెలిగండ్ల మండలం గన్నవరం పంచాయితీ గండ్లోపల్లికి చెందిన కొరివిపాటి పెద్ద సిద్దయ్య, కొరివిపాటి చిన సిద్దయ్యలు టిడిపిలో చేరారు. ఈ సంధర్భంగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపి ప్రభుత్వం దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకాలతో విసిగి పోయిన ప్రజలు వైసీపి వీడి తెదేపాలో చేరుతున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక్క అభివృద్ధి పని కనిపించదని అన్నారు. ఎన్డీఏ కూటమి విదుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న ట్రిపుల్ ఐటి, రైల్వే నిర్మాణం, నిమ్జ్, వెలిగొండ ప్రాజెక్టు, ఇంటింటికి కుళాయి నీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి టీడీపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## అక్రమ ఇసుక తరలింపుపై మైనింగ్ అధికారులు దాడులు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సతుకుపాడు పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమంగా జెసిబితో తరలిస్తున్నట్లు మైనింగ్ అధికారులకు సమాచారం అందింది దీంతో గురువారం మైనింగ్ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జెసిబి స్వాధీనం చేసుకుని జరుగుమల్లి పోలీసులకు అప్పగించారు. ఎవరైనా ఇసుక అక్రమంగా తమ కాలం నిర్వహిస్తే తవ్వకాలు నిర్వహించినట్టుగా సమాచారం అందించాలని మైనింగ్ అధికారులు ఆ గ్రామంలో తెలియపరిచారు.

# మహిళల ఉన్నతి ఔన్నత్యం కోసం బాబును మళ్లీ సీఎం చేద్దాం : వేగేశన





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల పట్టణ, మండలంలోని హైదర్ పేట, సత్యవతిపేట, పిన్ని బోయిన వారి పాలెం (ఈస్ట్) ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారు తులిస్తూ, విజయ తిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఆటోకార్మికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతుకూలీల సాధక బాధకాలను అడిగి తెలుసుకొని సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు,పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు.బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, టీడీపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన చీమకుర్తి హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

**– జిల్లా ఎస్పీకి మాదిగ మహిళ కాశమ్మ ఫిర్యాదు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: కులం పేరుతో దూషించిన చీమకుర్తి పోలీస్ స్టేషన్‌లోని హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వెంగల్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి దేవరపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని క్రిస్టియన్ పాలెంకు చెందిన మాదిగ కులస్తురాలు అన్నంగి కాశమ్మ ఫిర్యాదు చేసింది. గురువారం జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్‌ను కలిసి వినతి ద్వారా జరిగిన విషయాన్ని వివరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గత నెల 21వ తేదీన సాయంత్రం 7 గంటల సమయంలో పాటిబండ్ల పెద్ద ఏసోబు, పాటిబండ్ల నాగమణి భర్త పెద్ద ఏసోబు అను వారు గతంలో చిన్న చిన్న గొడవలు జరిగిన నేపథ్యంలో కుట్రపూరితంగా ఒంటరి మహిళనైనా నా మీద దాడి చేశారు. వెంటనే చీమకుర్తి పోలీస్ స్టేషన్‌ను వెళ్లి ఫిర్యాదు చేశాను. ఆ మరుసటి రోజు మధ్యాహ్న సమయంలో హెడ్ కానిస్టేబుల్, రైటర్ వెంగల్ రెడ్డి ఫోన్ చేసి స్టేషన్‌కు రమ్మని చెప్పారన్నారు. నాకు న్యాయం చేయండి సార్ అని వెంగల్‌రెడ్డికి చెప్పుకునే క్రమంలో ఆగ్రహానికి లోనై కులం పేరుతో దూషిస్తూ, నీ సంగతి అంతా నాకు తెలుసు అంటూ బయటికి వెళ్లాలంటూ గార్జించారన్నారు. న్యాయం కోసం స్టేషన్‌కు వెళ్లిన తనపై కులం పేరుతో దూషిస్తూ నీచంగా మాట్లాడిన వెంగళ్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, పోలీస్ విధుల్లో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

# పదవి విరమణ పొందిన ఎస్ఐకు ఘన వీడ్కోలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోలీసు శాఖలో చేరి గత 42 సంవత్సరాల కాలం పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులులో నిర్వహిస్తున్న జమ్ముల కృష్ణుడు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో కఠినంగా ఉంటుందని కఠినమైన పరిస్థితులను కూడా అధిగమించి పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం ప్రజల భద్రతకు నేరాల నియంత్రణ కాకుండా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ పతకం, రివార్డ్‌లు అందుకోవటం అభినందనీయమన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏవో సులోచన, ఆర్ఐ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్ఐ సీతారామి రెడ్డి, పిసిఆర్ ఎస్సై సారాకుమారి, ఆర్ ఎస్సై రాజేష్ శేఖర్, ఏఆర్ ఎస్ఐ తిరుపతి స్వామి, సిబ్బంది, ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి విజయం ద్వారా రాష్ట్రం అభివృద్ధి:అనగాని





రేపల్లె మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల విజయం ద్వారానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్థానిక శాసనసభ్యులు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రేపల్లె పట్టణంలో గురువారం ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రచారంలో పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనగాని ప్రచారానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున హారతులిచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఐదు సంవత్సరాల సైకో పాలనలో రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. పగలు, ప్రతీకారాలు, అణిచివేతలు, అరాచకం, అవినీతి అక్రమ కేసులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు. వైసిపి పాలనలో అక్రమ కేసులు, బడుగు బలహీన వర్గాల హత్యలు, ఆవేదనల, జగన్ మాఫియా చేతిలో బలైన ప్రజల కన్నీటి గాదలతో ప్రజలు విసుగు చెందారని చెప్పారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమన్నారు. సైకో పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళదన్నాని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలిందన్నారు. దోచుకోవటం దాచుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకో పాలనపై ఓటు అనే ఆయుధంతో ప్రజలు వేటు వేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి రాక్షస పాలనపై పోరాడుతున్నామని చెప్పారు. ప్రశాంతమైన పట్టణంలో అశాంతిని కలుగజేసే విధంగా నాటుసార, గంజాయి, జూద క్రీడలకు అడ్డాగా మార్చిన ఘనత వైసిపి నాయకులదని ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు యువకులు రైతులు నిరుద్యోగులకు ఎంతో ఉపయుక్తమన్నారు. రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అవినీతి పాలనను అంతమొందించేందుకు టిడిపి జనసేన బిజెపి పార్టీలు ఒకే అజెండాతో రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడ్డామని చెప్పారు. ఈ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలను అందజేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతానని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానంటూ మాటిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాత ఏడుకొండలు,పంతాన్ని మురళీధరరావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, జనసేన,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, జి.పి.రామారావు, కొలసాని రాము, ధర్మ తేజ, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద ఫింఛన్‌దారులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన టిడిపి బృందం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో బ్యాంకుల వద్దకు పెన్షన్లు తీసుకునేందుకు వచ్చిన వారికి టిడిపి శ్రేణులు మజ్జగ ఫ్యాకెట్లు అందజేశారు. ఒంగోలు నగరంలోని డివిజన్ పరిధిలో ఉన్న బ్యాంక్‌ల వద్ద వచ్చిన పెన్షన్‌దారులకు ఆయా డివిజన్‌లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మజ్జిగతో పాటు మంచినీరు ప్యాకెట్లు అందజేశారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు నీలాయపాలెం పొలిమేరలో వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం వేదపండితుల సమక్షంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పురోహితుడు శిష్టా లక్ష్మి కాంతయ్య పంతులు గ్రామంలో ఎంతోమందికి కళ్యాణం నిర్వహించిన మహోన్నత వ్యక్తిగా ప్రజలమన్నలు పొందారు. ఆయన శతజయంతి సందర్భంగా ఆయనకుమారుడు ప్రస్తుత పురోహితుడు శిష్టా పాండురంగయ్య సంజనాలక్ష్మి దంపతులు కాంతయ్య పంతులు శతజయంతి ఉత్సవాలు నిర్వహించి అనంతరం నూతనంగా నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణం అత్యంత వైభవంగా గోవింద నామస్మరణలతో కళ్యాణ ఘట్టం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి విద్యుత్ కాంతులతో గ్రామోత్సవం నిర్వహించారు. కళ్యాణ ఘట్టం దాతగా తూమాటి అనసూర్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీసయ్య, భక్తయ్య, వెంకట్రావు, సుబ్బారావు, నరసింహరావు, ఆలయదర్మకర్త సంజనాలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం ముమ్మరం చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు.గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ ఏజెంట్లు,క్లస్టర్ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పది రోజుల సమయంలో ఇంటింటికి వెళ్లి బాబు షూరి టీ, భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలను, తెలుగుదేశం,జనసేన,బిజెపి ఉమ్మడి మేనిఫెస్టో వివ రాలను కూడా కుటుంబ సభ్యులకు వివరించి కరపత్రా లను అందించాలన్నారు.ఈనెల 11వ తేదీ లోపు ప్రచారా లను పూర్తిచేయాలని సాయిబాబా పేర్కొన్నారు.ఈ సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు, వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,మండల మాజీ వైస్ ఎంపీపీలు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర్రావు,సయ్యద్ కలాం, కటకం కుమారస్వామి,డొక్కు శ్రీనివాసరావులు, గొట్టుముక్కల లేనిన్,యర్రంశెట్టి శంకర్,ఇబ్రహీం బేగ్,జంగం శ్యాంసన్,పి వెంకటరమణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గడపగడపకు సూపర్ సిక్స్ పథకాల ప్రచారం



వేటపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ చీరాల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్య ర్థి కొండయ్య మరియు బాపట్ల నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరుతూ దంతంపేటలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్ర మంలో చీరాల నియోజకవర్గ సీనియర్ నాయకురాలు డా.సజ్జా హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశేష స్పందన తెలుగు దేశం వైపు సాను కూలంగా ఉందని, జరిగే ఎలక్షన్ ప్రజలు టిడిపికే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆదిమూలపు సురేష్ గెలుపు ఖాయం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2024లో కొండేపి నియోజకవర్గంలో ఈసారి వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమంటూ యువ కులు యువ నాయకులు ఉత్సాహంతో ఉన్నారు. గత పది సంవత్సరాల నుంచి కొండేపి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి చెందుతున్నారు తప్ప గెలుపు లేకపోవడంతో కొండేపి నియోజకవర్గం అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ప్రజలు గుర్తించారు కానీ ఈసారి ఏ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొండేపి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎందుకు గెలుపుకు సాధించకపోవడం దాని కారణాలు తెలుసుకొని సరైన కొండేపి నియోజకవర్గం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిములపు సురేష్ బాబు ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఆనందంలో ఉన్నారు. అయితే కొండేపి నియోజకవర్గంలో కొండేపి నియోజకవర్గంలో ఆదిమూలపు సురేష్ బాబు కేటాయించడంతో ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేటయం ఖాయమంటూ కొండేపి నియోజకవర్గ యువకుడు ములగల సాయి పేర్కొన్నారు. దీంతో కొండేపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ బాబు కొండేపి నియోజకవర్గంలో ప్రజల సహకారంతో ఉంటేనే గెలుపుకు సాధ్యమన్నారు. 2019లో వైసీపీ అధికారం వచ్చిన తరువాత జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అంటూ ఆయన తెలిపారు.

# మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యం: వేగేశన నరేంద్ర వర్మ





కర్లపాలెం, మేజర్‌న్యూస్ మహిళా సాధికారత తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం కప్పలవారి పాలెం, శీలంవారిపాలెం, సమ్మెట వారి పాలెం,పెరలి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు వేగేశన నరేంద్ర వర్మరాజుకు బ్రహ్మరథం పట్టారు, మహిళలు హారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ ఆయనకు ఘణస్వాగతం పలికారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, సాగు నీరు, వీధిలైట్లు, పంట కాలువల నిర్వహణ, మురుగు కాలువల ప్రక్షాళన, మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. ప్రతి పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి, సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంతమంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి పదిహేను వేల రూపాయలు అందించి వారి భవిష్యత్తును తీర్చి దిద్దేలా చంద్రన్న అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. అదేవిధంగా వృద్ధులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయల పెన్షన్, రైతులకు ఆర్థిక సాయంగా సంవత్సరానికి ఇరవై వేలు అందించనున్నామన్నారు. దివ్యాంగులకు ఆరువేల రూపాయలు ఇచ్చి వారిలో ఆత్మ స్థైర్యం నింపి ఆర్థికంగా ఆదుకోనున్నామన్నారు. ఎన్ డి ఎ రూపొందించిన మేనిఫెస్టోతో పాటు, లోకల్ మేనిఫెస్టో తో ప్రజలకు ఎన్నడూ లేనంత లబ్ధి చేకూరు తుందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజలకు హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ శాసనసభ్యులు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీరాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బడుగు,బలహీన,మైనారిటీ వర్గాల జీవితాలు బాగుపడాలంటే? చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏర్పడిన సంకీర్ణ కూటమి వల్లే సాధ్యమన్నారు, బాపట్ల నియోజకవర్గంలో ప్రజల జీవితాల్లో అభివృద్ధి సంతరించు కోవాలంటే వేగేశన నరేంద్ర వర్మ రాజు లాంటి మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. డిల్లీలో మన సమస్యలను పరిష్కరించుకోవాలంటే విద్యావంతుడైన తెన్నేటి కృష్ణ ప్రసాద్ ను ఎంపీగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి ,, బాపట్ల జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ , టీడీపి సంకీర్ణ కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ సతీమణి తెన్నేటి శిరీష ,, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగనన్న మళ్లీ సీఎం కావడమే తమ లక్ష్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: మే 13 న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీకి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు స్పష్టం చేశారు. బాపట్లలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన అద్భుతం అన్నారు. దళితుల అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఎక్కడా లేవన్నారు. తన స్వార్థం కోసం మంద కృష్ణ మాదిగ మాదిగ జాతిని బిజెపికి తాకట్టు పెట్టాడని విమర్శించారు. ఎన్నో ఏళ్లగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నడుపుతున్న కృష్ణ మాదిగ ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాలేదన్నారు. వర్గీకరణ అంశం సుప్రీంకోర్టులో ఉందని.. కేంద్రంలో ఎవరు అధికారంలోకి వచ్చినా సుప్రీం కోర్టు ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. మాల, మాదిగ జాతులు సీఎం జగన్ కు రెండు కళ్ళులాంటివని .. దళిత జాతి అభ్యున్నతి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు. విభజించు, పాలించు రీతిలో కృష్ణ మాదిగ దళితుల్లో చిచ్చు పెట్టారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఈ కుట్రలో పడవద్దని పిలుపునిచ్చారు. బిజెపి హయాంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎస్సీ లపై ఉచ్చ కోట జరుగుతుంటే ఒక్కసారైనా కృష్ణ మాదిగ కేంద్రాన్ని ప్రశ్నించారా అన్నారు. మోడీ దగ్గర మోకరిల్లి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాదిగ జాతిని ఎన్డీఏకు తాకట్టు పెట్టడం సరికాదన్నారు. మతతత్వ పార్టీకి చిరునామాగా మారిన ఎన్డీఏ కూటమి గెలుపు కోసం ఆయన పనిచేయడం సిగ్గుచేటు అన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే దళితులకు పలు సంక్షేమ పథకాలు దక్కుతాయి అన్నారు. జగన్ గెలుపు కోసం ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులతో పాటు, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ ను గెలిపించుకునేందుకు ఏపీ ఎమ్మార్పీఎస్ నిరంతరాయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై. సుజిత్ కుమార్, తాతపూడి మనోహర్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ రక్షణ చట్టం కాదు - భూ భక్షిణ చట్టం



టంగుటూరు, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టం అది భూ రక్షణ చట్టం కాదని - ప్రజల ఆస్తుల భక్షణ చట్టం అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వాసేపల్లిపాడు, వల్లూరు, శివపురం, సూరారెడ్డి పాలెం, కొణిజేడు గ్రామాలలో స్వామి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పట్టడమే కాకుండా ఆయన అనుచరుల కళ్ళు ప్రజల ఆస్తులపై పడ్డాయని అందుకే రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో ప్రత్యేక చట్టాన్ని చేస్తున్నారని స్వామి అన్నారు. ఆ చట్టం ద్వారా మీ భూములపై హక్కు మీకు లేకుండా పోతుందని, ప్రభుత్వం నియమించిన ఓ అధికార చేతిలో ఉంటుందన్నారు. మీ భూములపై మీరు గాని మీ వారసులు గానీ రక్షించుకోవడం కోసం కోర్టులకి వెళ్లే అవకాశం కూడా లేకుండా జగన్మోహన్ రెడ్డి చట్టం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో రెండో సంతకం ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయడానికి ఉపయోగిస్తారు అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి అని ప్రజలందరూ గుర్తించుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో స్థానికంగా ఉన్న శ్రీనివాసరెడ్డి తన మీద పోటీచేసే దమ్మున్న నాయకుల లేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని తెచ్చారని విమర్శించారు. ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్ బాబుతోపాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## కాపులకు వెన్నుపోటు పొడిచిన వైసీపీని ఓడించాలి



పామూరు, మేజర్‌న్యూస్: కాపులను వెన్నుపోటు పొడిచిన వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాస్ అన్నారు. గురువారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు సామాజిక వర్గానికి రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చిన తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలన్నారు. రాష్ట్ర భవిష్య త్తు కొరకు 10 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న పవన్ కళ్యాణ్ కు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. మాట్లాడుతూ కాపులను చిన్నచూపు చూస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా యువత భవిష్యత్తు దృష్ట్యా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ కుల మతాల కతీతంగా రాష్ట్ర అభివృద్ధికి టిడిపి జనసేన బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, ఆకు పాటి వెంకటేష్, ఆకు పాటి రమణయ్య, ఆరేటి ప్రకాష్, పిడుగు బాబురావు, వాకా సత్యనారాయణ, కొండిశెట్టి రమణయ్య, ఉప్పల పాటి హరిబాబు, నీరుకట్టు నాయబ్ రసూల్, గద్దె శేషు, గాడి మహేంద్ర, డి.మాల్యాద్రి, గుత్తిరం గయ్య, పాలపర్తి శ్రీనువాసులు, మాధవ్, నాయుడు, ఎస్.హ జరత్, ఇ.నరసింహ, జి.శ్రీను, ఎన్.రమే ష్, ఎన్.సాంబయ్య, వెంక టేశ్వర్లు, శివ, వీరనారాయణ, రమేష్,ఆర్.మూర్తి, పి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే అజెండాగా జగనన్న పరిపాలన

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న పాలనను స్వాగతిద్దాం - ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కోడలు అనూష

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజలకు ఈ ఐదేళ్ల పాటు నిరంతరంగా సంక్షేమం, అనేక రకాల అభివృద్ధి అందించిన ముఖ్య మంత్రి జగనన్న ప్రభుత్వానికి మళ్లీ అవకాశం ఇవ్వండని, అభివృద్ధే అజెండాగా పాలన కొనసాగిస్తున్న ముఖ్య మంత్రి జగనన్నకు అండగా ఉండి గెలిపించాలని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష అభ్యర్థించారు. గురువారం మార్కాపురం టౌన్‌లోని 21వ వార్డులోని పలు వీధుల్లో వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం పాలనలో జరిగిన లబ్దిని వివరించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మావయ్య అన్నా రాంబాబును, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలకు దోచిపెడుతున్నారని ఏడ్చిన చంద్రబాబు, పవన్, లోకేషులు ఆ పథకాలు కొనసాగిస్తానని చెబుతూ మోసం చేసేందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. ఈ ఎన్నికలు పేదవారికి పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు వైఎస్సార్సీపీ వైపే ఉండి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. తన మావయ్య అన్నా రాంబాబు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటారన్నారు. అదే విధంగా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల మధ్యలోనే ఉంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా మంచి చేసే మావయ్య అన్నా రాంబాబుని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముందుగా వార్డులోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా కోడలు అనూషని ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్ర సమక్షంలో 36 కుటుంబాలు చేరిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన పలువురు బొమ్మినేనిపల్లెకు పలువురు వెంకటాయచెరువు గ్రామానికి చెందిన పలువురు మొత్తం సుమారు 36కుటుంబాలు కనిగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్



ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గురువారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరినవారికి ఉగ్ర కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించి అభినందించి మండలంలో టిడిపికి భారీ మెజారిటీ సాధించడానికి కృషిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరినవారిలో బొమ్మినేనిపల్లెకు చెందిన కుక్కల రమణయ్య(మాజీసర్పంచ్), సి.ఎస్.పురం, వెంకటాయచెరువు గ్రామాలకు చెందిన పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి రవికుమార్, గోపిశెట్టి నాయుడు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పోకల మాల్యాద్రి, తోట నారాయణ, పి.వెంకటరెడ్డి, బోయిన మాలకొండయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కోర్టు ఆవరణలో కక్షిదారుల దాహార్తిని తీర్చడం కోసం అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.సారా మేరీ దానమ్మ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వేసవి కాలంలో చల్లనీటి క్యాన్లు ఏర్పాటు చేయడానికి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ల నాగ వెంకట శేషసాయన రెడ్డి, మున్సిపాలిటీ కమీషనర్ సహకారంతో చలివేంద్రం కోసం కృషి చేసి నందుకు అభినందించారు. ఈ



కార్యక్రమంలో ఏపీపీ రఘునాద్, ప్రెసిడెంట్ పాలుగుళ్ల నాగ శేష శయన రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉదయగిరి మల్లిఖార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ షరీఫ్, సంధ్యారాణి, సిద్దయ్య, సుధీర్, ముతుముల్ల రంగారెడ్డి, పిచ్చయ్య, సీనియర్ న్యాయవాదులు పిడతల రాజశేఖర్ రెడ్డి, కె.హిమశేఖర్ రెడ్డి, శివాపురం భాస్కర్ రావు, కె.రవి ప్రకాష్ బాబు, పరదేశి నిరంజన్, యస్.వి.చలపతిరావు, భూపతి ఐజాక్, రంగమోహన్, కటారు పోలిరెడ్డి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైకోను ఓడించడానికి మహిళలు ఏకం కావాలి

- ఇంటింటా ప్రచారంలో టిడిపి మహిళలు

పామూరు, మేజర్‌న్యూస్: ఐదేళ్లుగా రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైకో ప్రభుత్వాన్ని ఓడించడానికి మహిళలందరూ ఏకం కావాలని టిడిపి మహిళలు కోరారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం పట్టణంలో టిడిపి మహిళలు ఇంటింటా



ప్రచారం నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి మహిళలను పలుకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా టిడిపి మహిళలు మాట్లాడుతూ మహిళల సమగ్రాభివృద్ధికి పాటుపడిన పార్టీ టిడిపి అన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మాట తప్పారన్నారు. మాట తప్పిన జగన్‌ను ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళలు దేవరపు రమణమ్మ, పువ్వాడి నాగమణి, గుంటుపల్లి సుజాత, దేవరపు నందిని, షేక్ మున్నిషా తదితరులు పాల్గొన్నారు.

## 10లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని శ్యామలకి సన్మానం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జడ్పీ హైస్కూల్, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ విద్యార్థిని ములకల శ్యామల పదవ తరగతి పరీక్షలలో 577/600 మార్కులతో వేటపాలెం మండలం ప్రథమ స్థానం పొందిన సందర్భంగా రాష్ట్ర యూటిఎఫ్ మాజీ ఎమ్మెల్సీలు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కాష్ ప్రైజ్, మెమెంటో, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి బాల వెంకట సుబ్రహ్మణ్యం, పిడిఎఫ్ వేటపాలెం ప్రెసిడెంట్ పింజల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కర్ణ వీర ప్రసాద్, ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివశంకర్, కర్ణ నాగేశ్వరావు పాల్గొని అభినందనలు తెలియజేశారు.



## ముత్తుముల సమక్షంలో 5 మంది వాలంటీర్లు చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. తిమ్మాపురం గ్రామానికి చెందిన 5 మంది వాలంటీర్లు మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు రాబోయే ఎన్నికల్లో తిమ్మాపురం పంచాయతీలో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వాలంటీర్లు మర్రి మల్లికార్జున, మీనిగే మనోహర్ గద్దల రంగస్వామి, సప్పరపు వెంకటరమణ, బాసికం వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుముల సమక్షంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్:పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే తిమ్మాపురం సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, వైసీపీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మే 13న జరిగే ఎన్నికల్లో అశోక్ రెడ్డికి అత్యధిక మెజార్టీ



వచ్చేందుకు కృషి చేస్తామని స్థానికంగా ఉండే అశోక్ రెడ్డిని గెలిపించుకుంటేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన బలుసు శ్రీనివాసులు, బలుసా రమణ, శ్రీనివాసులు చిలక రామయ్య, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజ్యాంగం పౌరులందరికీ సమానంగా అందించిన ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ విధిగా వినియోగించుకోవాలని కనిగిరి డివిజన్ ఆర్.డి.ఓ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాన్ ఇర్విన్ అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి పట్టణంలో 'ఐ ఓట్ ఫర్ ష్యూర్' నినాదంతో ఓటు వేయడంపై ప్రజలకు చైతన్య పరుచుటలో భాగంగా ప్రత్యేకంగా మహిళ ఉద్యోగులు, మహిళలతో ఓటు హక్కు వినియోగంపై ఆర్.డి.ఓ ఆఫీస్




నుండి పామూరు బస్టాండ్ వరకు 'ఓటు హక్కు వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం', 'ఓటే నా ఆయుధం', 'ఎన్నికల పర్వం దేశానికి గర్వం', 'ఆశించను నోటు ఆయుధం నా ఓటు' అనే నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ శ్రీరాములు, బి.ఎల్.ఓలు, ఎన్నికల అధికారులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, మహిళా ఉద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మీలో ఒక్కడిగా ఆధరించి గెలిపించండి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ ప్రజలు నన్ను మీలో ఒక్కడిగా ఆధరించి గెలిపించండి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గురువారం కౌన్సిలర్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ ఆధ్వర్యంలో కరణం వెంకటేష్‌బాబు ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా నన్ను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డిని మరో సారి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరి ఏకాంబరం, కొత్తమాసు పూర్ణచంద్రరావు, గుంటూరు ప్రభాకర్‌రావు, మాధవరావు, చిలుకోటి శ్రీనివాసరావు, పేరకం లక్ష్మీ నారాయణ, అరవపల్లి లీల, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, కొత్తమాసు జగన్, మద్దాలి మురళి, కాటా శివరాం ప్రసాద్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ఉమ్మడి కూటమి గెలుపు లక్ష్యం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు యువనేత యం గౌరీ అమర్నాథ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గురువారం గౌరీ అమర్నాథ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎంఎం కొండయ్యను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును



అఖండా మెజార్టీతో గెలిపిద్దాం అని ప్రజలకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రచారంలో హీరో సిద్దార్ధ్ నిఖిల్

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి విజయానికి హీరో సిద్దార్ధ్ నిఖిల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య తనయుడు మహీధర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని దేవాంగపురి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హీరో నిఖిల్, యం మహీధర్‌లు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజల



పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థింగా తెన్నేటి కృష్ణప్రసాద్‌ను, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్య అతిధిగా టిడిపి సీనియర్ నాయకుడు సిద్ధి బుచ్చేశ్వరరావు హాజరుకాగా ఈ కార్యక్రమంలో పృధ్వి లలిత మోహన్, సజ్జా రేణుక, బాలానందం, దున్న చిన్నారావు, నాసిక శివాజి, శేష లక్ష్మి, షేక్ కాలేషా తదితర టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# చేనేత నాయకులతో కరణం బలరాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి చేనేత సామాజిక వర్గ నాయకులతో సమావేశమయ్యారు. స్థానిక దేవాంగపురి పంచాయితీ పరిధిలోని నివాసముంటున్న సీనియర్ నాయకుడు మాచర్ల మోహనరావు ఇంటికి గురువారం కరణం బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాచర్ల మోహనరావు ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొని, చేనేత సమాజిక వర్గ నాయకులతో మాట్లాడుతూ కరణం వెంకటేష్‌భాబు విజయానికి చేనేతలంతా కలిసి కట్టుగా



కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర, దివి జయరాం తదితర చేనేత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బలరాంను కలిసిన వైసీపీ ప్రముఖులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తిని మరియు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబులను పలువురు వైసీపీ ప్రముఖులు కలుసుకున్నారు. స్థానిక రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో గురువారం కరణం బలరాం,



కరణం వెంకటేష్‌లను వైసీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ ఆళ్ళ ఆయోద్యా రామిరెడ్డి, మాజి పార్లమెంట్ సభ్యుడు మోదదుగుల వేణుగోపాల్‌రెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి హనుమారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారందరూ కరణం వెంకటేష్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి అవసరమైన సూచనలు, సలహాలపై చర్చించుకున్నారు.

# సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరిలో శుక్రవారం సీఎం జగనన్న భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీపీ రామన తిరుపతి రెడ్డి, జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి సమక్షంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సభకు సంభం



దించిన విషయాలపై సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ మాట్లాడుతూ సీఎం సభను జయప్రదం చేయాలని వైసీపీ శ్రేణులను కోరారు. మండల సచివాలయ కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సర్పంచ్ సురేష్, నాగుర్, నాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

దొనకొండ, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే ప్రజా సంక్షేమ పాలన జరిగిందని దర్శి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని రామాపురం, లక్ష్మీపురం, పెద్దన్నపాలెం గ్రామాల్లో గురువారం జడ్పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగిందన్నారు. మరల సంక్షేమ పథకాలు



కొనసాగాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి కుటుంబం ప్రజాసేవకే అంకితమైందన్నారు. దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కాపారం నారెడ్డి ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి, మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, గొంగటి శ్రీకాంత్ రెడ్డి, కాల అజయ్, రమణ, వల్లపునేని వీరయ్య చౌదరి, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు నారా చంద్రబాబు నాయుడు పొదిలికి రాక

## హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన కందుల, నాయకులు

పొదిలి,మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పొదిలికి రానున్నారు. ఈ క్రమంలో మాదాల వారి పాలెం వద్ద ల్యాండ్ అవుతున్న హెలిపాడ్ స్థలాన్ని మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద , టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



వరికుంట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఉపసర్పంచి జిల్లాని భాష ,వైశ్య నాయకులు సామీ రాజా ,మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లి ,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దివ్యల మురళిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం స్థానిక చిన్న బస్టాండ్ లో జరిగే నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## హెలిప్యాడ్ ను పరిశీలించిన క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్ బాబు

ప్రజా గళం బహిరంగ సభకు వస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ అవుతున్న హెలిప్యాడ్ ను గురువారం క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్ బాబు, దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ రెడ్డి, సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ జి కోటయ్యలు పరిశీలించారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న మార్కాపురం వైకాపా అభ్యర్ధి అన్నా

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సిద్దవరం, చేరెడ్డిపల్లి, చినారికట్ల, పెదారికట్ల గ్రామాలలో ఎంపీపీ మోరబోయిన మురళీ కృష్ణ యాదవ్ , మాజీ శివాలయం చైర్మన్ కంకణాల రమేష్ ఆధ్వర్యంలో వైకాపా మార్కాపురం అభ్యర్థి అన్నా రాంబాబు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప, గడప తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ



నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు ఆదరించాలని,ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీఅక్కి దాసరి ఏడుకొండలు, సిద్దవరం సర్పంచ్ మరియమ్మ ఇమ్మానియేల్ ,మాజీ సర్పంచ్ ఉడుముల గురువారెడ్డి, ఎంపీటీసీ షేక్ మీరావలి, మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ఎలమందల శ్రీను, బాకా ఇమామ్, ఖమ్మం పాటి నాగేశ్వరరావు, పెండెం బాలస్వామి, చేతు నాగేష్ , గని వనిపాడు సర్పంచ్ పాలూరు వెంకటేశ్వర్లు, సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, మండల ఇన్చార్జి వరుణ్ బాబు, సిద్దవరం గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. తొలుత మార్కాపురం వైకాపా అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు, రాష్ట్ర ఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి లను పలువురు నాయకులు పూలమాలు వేసి శాలివాలు కప్పి ఘనంగా సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది హారతులు ఇచ్చారు.

# వైకాపా ఎస్సీ సెల్ విస్తృత ఎన్నికల ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: ఒంగోలు పార్ల మెంట్ వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కనిగిరి అసెంబ్లీ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గెలుపుకోసం మండల వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లక్కిపోగు టోనీప్రకాష్ అధ్వర్యంలో మండలంలోని వి.బైలు, గుంత



చెన్నంపల్లె, కె.అగ్రహారం పంచాయతీల్లో పర్యటించి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా ఇటీవల ప్రకటించిన నవరత్న ప్లస్ పథకాలు గురించి వివరించి రాష్ట్రంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డికి అండగా నిలబడి ప్రజలు వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణ యాదవ్‌లను ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం వైసీపీతోనే సాధ్యమని వివరించి వైసీపీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టోనీప్రకాష్ వెంట యల్.ప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానికులు ఉన్నారు.

# తండ్రి గెలుపుకోసం అన్నా తనయుడు కృష్ణ చైనత్య ప్రచారం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో మార్కాపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపు కోసం తనయుడు అన్నా కృష్ణ చైతన్య ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అన్నా కృష్ణ చైతన్యకు సర్పంచ్ షాజహాన్ బేగమ్ గజమాలతో సాధర స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి జగనన్న ప్రవేశ పెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి



రెండు ఓట్లు ఒకటి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇంకోటి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు వేసి గెలిపించి పేదల ఆర్థిక వ్యవస్థకు పక్షపాతీగా ఉన్న జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్పిటిసి వెన్నా ఇందిరా, మండల మండల కన్వీనర్, మురారి వెంకటేశ్వర్లు, మండల వైసీపీ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7వ వార్డు ఎన్నికల ప్రచారంలో మస్తాన్ వలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ ఏడవ వార్డులో 2వ రోజు వైఎస్ఆర్సిపి ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు గురించి తెలుపుతూ ఇలాంటివి మరెన్నో పథకాలు అమలు జరపాలంటే ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని



ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందూరు నాగార్జున రెడ్డిని గెలిపించుకోవాలని కోరుతూ ప్రచార పాంప్లెట్లను కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్వలి పంచిపెట్టారు. ముఖ్య నాయకురాలు గిద్దలూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండారు నిర్మలా దేవి, షేక్ అబ్దుల్లా, సుధాకర్ రెడ్డి,కాశీ రెడ్డి, అద్దంకి జనార్ధన్, అంజి, కృష్ణవేణి, జానకి రంగనాయకులు, ఇబ్రహీం, అజ్మల్, కొండయ్య, ఖాదర్, ఎస్‌కె మహమ్మద్, ఎస్.కె. ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంత అవసరమని తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం కూటమి అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు కూతురు గూడూరి చిల్సియా, కుమారుడు గూడూరి అజిత్ తెలిపారు. గురువారం పట్టణంలోని మెట్ట బజార్ సుందరయ్య కాలనీ బాబు సూపర్ సిక్స్ బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు పూలమాలతో శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి గూడూరు చిల్సియా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశం రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు సంక్షేమ పథకాలు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్నారని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పెట్టిన సంక్షేమ పథకాలు నిరుద్యోగించి 18 మహిళలకు సంవత్సరాలు దాటిన మహిళలకు రూ.15వేలు, వందనం కింద పిల్లలకు రూ.15వేలు, మూడు సిలిండర్లు మహిళలకు మూడు సిలిండర్లు ఉచితంగా ఫ్రీ ఆర్టీసీలో బస్సు చార్జీలు లేకుండా మహిళలకు ఫ్రీ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని గూడూరి ఎరిక్షన్ బాబుకు సైకిల్ గుర్తుకు ఓటు పార్లమెంటు అభ్యర్థి అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను. ఈ నెల 13వ తేదీన ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడుగా పనిచేసి ప్రతి ఓటును వేయించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, మాజీ జెడ్పిటిసి జె.లక్ష్మయ్య, చంటి, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు తంగిరాల చెన్నారెడ్డి, దొడ్డ శేషాద్రి మల్లయ్య, తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బాలకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి

### మండలంలో గొట్టిపాటి ఝాన్సీ ఎన్నికల ప్రచారం

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని బాబు వస్తేనే నిరుద్యోగులకు జాబు వస్తుందని రానున్న ఎన్నికలలో టిడిపి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ సతీమణి ఝాన్సీ అన్నారు మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కి చెందుతుందని ఆమె గుర్తు చేశారు మహిళా అభివృద్ధికి డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చెందిందని ఆమె తెలిపారు త్వరలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 ఆర్థిక సాయం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఒంటి మహిళా అభివృద్ధి పథకాలు టిడిపి తోనే సాధ్యమని ఆమె ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు బాబు వస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు చేవూరు వాసు రెడ్డి బాపట్ల పార్లమెంటు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాగు బో తు సుజాత టిడిపి మహిళా మండల అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## వైఎస్సార్సీపీతోనే ముస్లిం మైనారిటీలకు ఆర్థిక, సామాజిక న్యాయం

### - అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

మార్కాపురం, మేజర్ న్యూస్. మార్కాపురం పట్టణంలోని అయేషా మసీద్ ఏరియా 30వ, 31వ వార్డ్ పరిధిలోని ముస్లిం కుటుంబల గడప గడపకు తిరిగి రానున్న ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ వైయస్సార్సీపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, మార్కాపురం వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మొఘల్ షంషీర్ అలీ బేగ్, ప్రముఖ డాక్టర్ మక్బుల్ బాషా, పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వార్డెన్ నజీర్, కౌన్సిలర్స్ నాసర్, కరీం బాషా, కో-ఆప్షన్ మెంబర్ అమీరుల్ ఖాన్, మౌలాలి, మొహమ్మద్, కరీముల్లా, సిఎం ఖాసిం, చంద్ బాషా, ఆసిఫ్ ఖాన్ పట్టణ, వార్డు ముస్లిం ముఖ్య నాయకులు, మైనార్టీ కమిటీలు, వార్డు నాయకులు, ముస్లిం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## టిడిపిలోకి 40 కుటుంబాలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున సింగరాయకొండ పట్టణానికి చెందిన 40 కుటుంబాల వారు ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 14వ వార్డు మెంబర్ గంజి సుబ్బారావు, సంకు వసంతయ్య, పసుపులేటి రమేష్, పసుపులేటి పెద్ద సుబ్బయ్య, పసుపులేటి కృష్ణ, పసుపులేటి కోటేశ్వరరావు, భువనేశ్వరం ప్రసాద్, నారాయణ, శ్రీధర్, చీరల జనార్ధన్, కణాల రామాంజనేయులు, రమేష్ కుమార్, కిషోర్, మద్దెల మల్లికార్జున, అంగులూరి ఆంజనేయులు తోపాటు వారికి చెందిన నలభై కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మించల బ్రహ్మయ్య, కూనపురెడ్డి సుబ్బారావు, తదితరులున్నారు.



## చెవిరెడ్డి, అన్నా రాంబాబులను గెలిపించండి

పొదిలి ,మేజర్ న్యూస్ : వైకాపా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులను అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్ కోరారు. గురువారం నాలుగో సచివాలయం పరిధిలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ వలి, మాజీ వార్డు సభ్యులు షేక్ చోటా ఖాసీం, మైనార్టీ నాయకులు కరీముల్లా బేగ్, రోటీ యద్దాని, షేక్ రియాజ్, ఫిరోజ్, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేలటూరులో బిఎన్ ఎన్నికల ప్రచారం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నేలటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, దుంప కృష్ణ మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, దేవబత్తిన ప్రసాద్, మండవ గోపి చంద్, రామ్ మోహన్, మల్లికార్జున రెడ్డి, దార రోశయ్య, సిరిమల్ల అబ్రహం, కుంచాల వెంకటేష్, యువరాజ్, అల్లరి వెంకట్రావు, అంకమ్మరావు, కుంచాల వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, అయినాబత్తిన జ్యోతి, దాసరి రమేష్, వెంకట్రావు, నాగేశ్వరావు, ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, పట్టిపాటి రాగయ్య, హనుమంతరావు పాల్గొన్నారు. కాలనిలో కమిటీ హల్ కావాలని,సైడ్ కాలువలు సమస్య, మంచి నీరు సమస్యల గురించి చెప్పారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని చేస్తానని బి.ఎన్.విజయ్ కుమార్ హామి ఇచ్చారు.



## వైకాపా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన చంద్రశేఖర్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన త్రిపురాంతకం స్టేట్ బ్యాంక్ సమీపంలో వైయస్సార్ పార్టీ ఎన్నికల సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆయన సతీమణి భాగ్యసీమ చౌదరి, స్థానిక పార్టీ నాయకులు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి ఉపాధ్యక్షులు చల్లా ఎల్లారెడ్డి, నియోజకవర్గ పరిధిలోని పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం, పెద్దారవీడు, దోర్నాల మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మొట్టమొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీకి ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఈ నియోజకవర్గ ప్రజలు ఆదరించి అభిమానించి 2009 నుండి నేటి వరకు అదే విధమైన అభిమానంతో పార్టీని పార్టీ నాయకులను ఆదరిస్తున్నారని ఈ ఆదరణ పార్టీ విజయానికి ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను కూడా ఎర్రగొండపాలెంలో నివాసముండి ఈ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారానికి మన వంతు బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని ఎన్నికల్లో పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేస్తున్నానని మీ అభిమానాన్ని మీ ఆదరణను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా గెలిపించి ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ముఖ్యమంత్రి జగనన్న వల్లనే సాధ్యమవుతుందని చంద్రశేఖర్ అన్నారు. ఈ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మాకం జాన్ పాల్, స్థానిక గ్రామ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రం బాబురావు, పలు గ్రామాల సర్పంచులు రంగబాబు, వెంకటేశ్వర్లు, ఎర్రగొండపాలెం నియోజకవర్గం యువజన వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల కృష్ణారెడ్డి, ఎంపిటీసీలు పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం త్రిపురాంతకం బ్రహ్మంగారి కాలనీలో అభ్యర్థి సతీమణి భాగ్యసీమ చౌదరి స్థానిక పార్టీ నాయకులతో మహిళ కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి తన భర్త చంద్రశేఖర్‌కు, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండుటెండలో కూడా ప్రతి ఇంటికి తిరిగి తమ గెలుపు కోసం ప్రచారం చేశారు.





## నేడు, రేపు మాగుంట ఎన్నికల ప్రచారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి 3, 4వ తేదీల్లో జిల్లాలో ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను మాగుంట కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేడు మధ్యాహ్నం 1 గంట సమయంలో గిద్దలూరు పట్టణంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారు. 02.30కి గిద్దలూరు పట్టణంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డితో కలిసి పాల్గొంటారు.

సాయంత్రం 8 గంటలకు మార్కాపురంలో రాత్రి బస చేస్తారు. 4వ తేదీన ఉదయం 10 గంటలకు దర్శి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బహిరంగసభలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, డా. గొట్టిపాటి లక్ష్మితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5 గంటలకు ఒంగోలులోని స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# సూపర్ సిక్స్‌తో అన్ని వర్గాలకు ఆర్థిక సహాయం: నూకసాని

### కూటమి మ్యానిఫెస్టోతో అన్నీ వర్గాలు అభివృద్ధి : బొద్దులూరి



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యం.కె. బేగ్‌లు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలసి ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టో ఒక అద్భుతం అని అన్నారు. అన్ని వర్గాల పేద ప్రజలకు ప్రధానంగా మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించే మ్యానిఫెస్టో ఇదని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి సంక్షేమం పేరుతో డబ్బు పంపిణీ కాదని విజనరీ నాయకుడైన చంద్రబాబు నాయుడు ఆలోచనలతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచి ప్రజలందరికీ ఆదాయ వనరులు పెంచడమే ఈ మేనిఫెస్టో ఉద్దేశం అని ఆయన అన్నారు. యువత సంక్షేమం కోసం ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్మెంట్ జోన్లు ఏర్పాటు, మెగా డీఎస్సీ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. వృద్ధులకు పెన్షన్ 4 వేలకి పెంపు మే, జూన్ రెండు నెలలు పెరిగిన 1000 రూపాయల పెన్షన్ పెంపును జులైలో కలిపి వృద్ధులకు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు 4000 పెన్షన్‌ను తెలుగుదేశం పార్టీ ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ మేనిఫెస్టోను చదివి చదవలేని వారికి వివరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడమే ఈ మ్యానిఫెస్టో ఉద్దేశమని ఆయన అన్నారు. అలాగే ఈ మేనిఫెస్టో గురించి వివరిస్తూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి పార్టీ కొన్ని ఆదర్శాలతో ముడిపడిన పార్టీ అని అందువల్లే మేనిఫెస్టో పై తమ పార్టీ నాయకుల బొమ్మలు లేవని జగన్మోహన్‌రెడ్డి లాగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా తన ప్రభుత్వ ఫోటోలు పెట్టుకునే విధానం మాది కాదన్నారు. బిజెపి మేనిఫెస్టోలో పూర్తి భాగస్వామ్యం తీసుకున్న మానిఫెస్టోలో ప్రధాన నిర్ణేతలుగా ఉన్న తెలుగుదేశం జనసేన నాయకుల ఫోటోలు మాత్రమే పెట్టుకోవాలని చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఇది అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కలబోసిన మేనిఫెస్టోఅని ఆయన అన్నారు. పత్రిక సమావేశంలో తెలుగుదేశంపార్టీ జిల్లాఅధికారప్రతినిధి యం.కె.బేగ్ పాల్గొన్నారు.

# మెరుగైన భవిష్యత్తు కోసం ఓటు వేయండి

### అర్హులైన మహిళలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

### చర్చి సెంటర్‌లో స్వీప్ 'సంకల్పం'లో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ అమూల్యమైనదని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. అర్హులైన మహిళలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఓటింగులో మహిళల భాగస్వా మ్యం పెంచేలా వారి కోసం 'స్వీప్' నోడల్ అధికారుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక జే.యం.బి. చర్చి సెంటర్లో ప్రత్యేకంగా నిర్వహించిన ' సంకల్పం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని దేశాలలో మహిళలకు ఓటు హక్కు లేని రోజుల్లోనే మన దేశంలో మహిళలకు కూడా రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దీనిని గమనించి అర్హులైన మహిళలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా, మెరుగైన భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకులకు ఓటు వేయాలని ఆయన సూచించారు. అందుకే పోలింగ్ రోజైన మే 13ను సెలవుదినంగా ప్రకటించినట్లు చెప్పారు. ఆ రోజున కచ్చితంగా ఓటు వేయడంతో పాటు అర్హులైన ఇతరులు కూడా తమ ఓటు హక్కును వినియో గించుకునేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో మహిళలు మూల స్తంభాలు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా మహిళలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేయటానికి తామెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని తొలిసారి ఈ అర్హత సాధించిన విద్యార్థినులు ఈ సందర్భంగా ఆసక్తి ప్రదర్శించారు. ఓటు ప్రాధాన్యం, వినియోగించు కోవలసిన ఆవశ్యకంపై ఈ సందర్భంగా నిర్వహించిన బుర్రకథ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఈ కోణంలో రూపొందించిన వీడియోను కలెక్టర్ ఆవిష్కరించారు. స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామనే సూచికగా రంగురంగుల బెలూన్లను ఆయన ఎగురవేశారు. కచ్చితంగా ఓటు వేస్తామని సందేశం ఇచ్చేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటును కలెక్టర్ ఆవిష్కరించి ఫోటో దిగారు. మెప్మా మహిళలు, వివిధ కాలేజీల విద్యార్థినులు, అంగన్వాడీ సిబ్బంది, వివిధ రంగాల్లోని మహిళలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మానవహారముగా నిలుచున్నారు. మహిళలు ప్రదర్శించిన కోలాటం ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్లు రవి, జ్యోతి, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, మెప్మా పి.డి. తేళ్ళ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్‌రావు, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, డి.ఆర్.డి.ఎ.పి. డి.వసుంధర, డి. టి.సి. ఆర్. సుశీల, దివ్యాంగుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు అర్చన, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, జిల్లా స్పందన విభాగ సూపరింటెండెంట్ నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, విజిలెన్స్ ఆఫీసర్ రూప్నీ, ఇతర మహిళా అధికారులు పాల్గొన్నారు.








# అభ్యర్థుల ప్రచార ఖర్చుల నిర్వహణలో నిబంధనలు పాటించాలి: జిల్లా కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్ని కలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ప్రచార ఖర్చుల నిర్వహణ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఎన్నికలజనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె. మెహతాలతో కలిసి ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గము నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రకాశం భవనంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ ఖర్చులకు సంబంధించి ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను ప్రారంభించాలని, నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఈ ఖాతా ద్వారానే ఎన్నికల ఖర్చుల వివ రాలు చూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం చేస్తున్న ఖర్చులను ఎన్నికల పరిశీలకులు ప్రత్యేకంగా మూడు దఫాలుగా పరిశీలిస్తారని ఆయన తెలిపారు. ఈ ఖర్చులకు సంబంధించిన రిజిస్టర్లు, బ్యాంకు ఖాతా పుస్తకాలతో ఈ నెల 4, 7, 10వ తేదీలలో కలెక్టరేట్లో నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని అభ్యర్థులకు ఆయన చెప్పారు. అదేవిధంగా అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే ఆ వివరాలను కూడా ప్రధాన దినపత్రికల్లో పబ్లిష్ చేయించాలని కలెక్టర్ చెప్పారు.

# కాంగ్రెస్‌తోనే దేశం సుభిక్షం

- హస్తం గుర్తుకు ఓటేయండి, అభ్యర్థులను గెలిపించండి
- ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి





పామూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పామూరులో సాయంత్రం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈదా సుధాకరరెడ్డి ప్రచారాన్ని మొదలు పెట్టారు. ఆ ప్రచారం సిపిఐ జిల్లా నాయకులు మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో వైసిపి పార్టీ దేశానికి కానీ రాష్ట్రానికి కానీ ఎలాంటి అభివృద్ధి జరిగింది లేదు. అలాంటి ప్రభుత్వాలు మనకు వద్దు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దేశం బాగుంటుంది, రాష్ట్రం బాగుంటుంది కాబట్టి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే సిపిఐఎమ్ నాయకులు మాట్లాడుతూ దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం చేయని అభివృద్ధిని చేస్తుందని తెలిపారు. కనిగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉన్న ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు చేయడంలో వాళ్లకు సమయం సరిపోయింది ఇంకా దేశానికి, రాష్ట్రానికి సేవా చేసే సమయం వాళ్లకు లేదనీ ఎద్దేవా చేశారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈదా సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి ఏర్పడింది ఢిల్లీలో బిజెపిని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపిని గద్దె దించడమే ఇండియా కూటమి ఏర్పడింది. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేయడమే కాకుండా ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తామని, జిఎస్‌టి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపింది. శాంతియుత దేశంలో హిందూ ముస్లింల మధ్య గొడవలకు కారణం అయ్యేలా వాక్యలు చేయడం ఒక ప్రధాని మాట్లాడే మాటలు కావు. అక్కడ మోడీ పోవాలి రాహుల్ రావాలి. వస్తే దేశ భవిష్యత్తు బాగుపడుతుంది. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కానీ ప్రస్తుత ప్రభుత్వంలో కానీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. వలస నాయకులు చేతిలో నలిగిపోతున్న మన ఒంగోలును రక్షించుకునేందుకు మనమంతా ఒక్కటిగా నిలబడి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేను లోకల్ వ్యక్తిని మేమందరికీ అందుబాటులో ఉండే మనిషిని కష్టం అంటే కళ్లముందుంటా, బాధలో ఉంటే బాసటగా ఉంటా అని ఆయన అన్నారు. కబ్జా నాయకులను అవినీతి నాయకులను తరిమి కొట్టి సమయం వచ్చింది. వైయస్ఆర్ కూతురు షర్మిల కాంగ్రెస్ పార్టీ తరుపున సిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. వైయస్ఆర్ ఆశయాలతో మన ముందుకు వస్తుంది. మీ అందరి ఆశీస్సులతో మమ్మల్ని ఆదరించి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కందుల రోహిత్ రెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మీర్జెపేట గ్రామంలో టీడీపీ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట



శ్రీనివాసరెడ్డి, గెలుపుకోసం గ్రామంలో విస్తృత ప్రచారం చేసి రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, మార్కాపురం జిల్లా అవ్వాలన్న, బీసీలు, ఎస్సిలు అభివృద్ధి చెందాలన్న రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ, రావి కపిల్ రెడ్డి, టీడీపీ నాయకులు రోశప్ప నాయుడు, పెసల వెంకటేశ్వర్లు, ఐటిడిపి సాయి, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాటిని అఖండ మెజార్టీతో గెలిపించండి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని పాత మాగులూరు గ్రామంలో బాపట్ల ఉమ్మడి కూటమి అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ ను గొట్టిపాటి రవికుమార్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ కుమార్తె స్నేహ ఎన్నికల ప్రచారం నిర్వహించారు మండలంలోని పాత మాగులూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధి టిడిపి మేనిఫెస్టోకు సాధ్యమని టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## ఎన్డీఏ కూటమితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

దొనకొండ, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఎన్టీఆర్ సర్కిల్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎన్డీయే కూటమి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా దొనకొండలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ ఎమ్మార్పీఎస్‌ను స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి అయినది. అయినా వర్గీకరణ కాలేదు, మాదిగ జాతికి ఏబిసిడిలు వర్గీకరణ జరిగితే న్యాయం జరుగుతుందని అందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చారని తెలిపారు. దర్శి నియోజకవర్గ మాదిగ జాతి తెలుగుదేశం బిజెపి జనసేన కూటమికి అండగా నిలిచి ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి తొరటి ఆనంద్ మాదిగ, నూనె డేవిడ్ సన్, దొనకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతిపోగు చెన్నయ్య, దర్శి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కోళ్ల మార్క్, బచ్చలకూరి కాశయ్య, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు, నాయకులు విరివిగా పాల్గొన్నారు.



## సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి

- వలస వెళ్లి చెన్నైలో ఉంటున్న వారికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ చేసిన దారపనేని కొండబాబు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విజయం చేకూర్చుతూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి లను గెలిపించాలని కోరుతూ తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు అన్నారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలోని ఎస్సీ పాలెం ఓటర్లు చెన్నైలో వలస వెళ్లి జీవిస్తున్న నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో వారిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ చెన్నైకి వెళ్లి ఎస్సీ కాలనీ ప్రాంత వాసులతో మమేకమై సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారపనేని కొండబాబు మాట్లాడుతూ మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికల్లో చెన్నై నుంచి ప్రతి ఒక్కరు వలస వెళ్లిన వారు ప్రతి ఒక్కరు సొంత గ్రామానికి వచ్చి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గడ్డం శేషాద్రి, తాళ్ళూరి శ్యామ్, తాతపూడి యోసోబు, జాన్, ప్రభుదాస్, దిబ్బయ్య, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ 5 ఆయుర్వేద చిట్కాలు.. ఎసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను దూరం చేస్తాయ్..!

యాసిడ్ రిఫ్లక్స్.. ఈ సమస్య కారణంగా చాలామంది బాధపడుతున్నారు. యాసిడ్ రిఫ్లక్స్ కారణంగా.. పుల్లటి త్రేనుపు, గొంతులో పుల్లని నీరు రావడం, ఛాతీలో మంట, త్రేనుపుతో గొంతులో ఆహారం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది యాసిడ్ రిఫ్లక్స్ తగ్గించడానికి యాంటాసిడ్ మెడిసిన్స్ వేసుకుంటారు. అయితే ఇవి ఎక్కువగా వాడితే.. విటమిన్ బి12, క్యాల్షియం, ఐరన్ లోపానికి దారితీస్తుంది. దీనికారణంగా.. గుండె వేగం అస్తవ్యస్తం కావటం, న్యుమోనియా, ఎముకలు గుల్లబారటం సమస్యలు ఇబ్బంది పెడతాయి. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను దూరం చేయడానికి.. ఆయుర్వేద పరిష్కారాలు సహాయపడతాయి. మీరు యాసిడ్ రిఫ్లక్స్ కారణంగా బాధపడుతుంటే.. ఈ ఆయుర్వేద చిట్కాలు ఫాలో అయిపోండి.?

**ఉసిరి..**



యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి సమృద్ధిగా ఉండే ఉసిరి ఎసిడిటీకి చెక్ పెట్టడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. భోజనం చేసే ముందు.. ఉసిరి పొడిని నీటిలో వేసుకుని క్రమం తప్పకుండా తీసుకుంటే కడుపు pH స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడుతుంది. ఉసిరిలో అధికంగా ఉండే.. ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. తద్వారా ఎసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలకు చెక్ పెడుతుంది. రోజూ మీ డైట్‌లో ఉసిరి తీసుకుంటే.. మీ జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**సోంపు..**

జీర్ణ సంబంధిత సమస్యలకు చెక్ పెట్టడానికి.. సోంపు ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనిలో కార్మినేటివ్ గుణాలు.. కడుపు ఉబ్బరం, గ్యాస్, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమ్యలను తగ్గించడానికి





కీలకపాత్ర పోషిస్తాయి. మీరు భోజనం తర్వాత సోంపు గింజలు నమిలితే.. కడుపులో యాసిడ్స్ పెరగకుండా నిరోధిస్తుంది. సోంపు గింజలను వేడినీటిలో వేసుకుని రోజూ తాగినా.. యాసిడ్ రిఫ్లక్స్ సమస్య దూరం అవుతుంది.

**అల్లం..**

వికారం, అజీర్తి, గ్యాస్ వంటివాటితో ఇబ్బంది పడుతుంటే... కాస్త అల్లం టీ తాగి చూడండి. లేదంటే ఎండబెట్టిన అల్లం చూర్ణానికి చిటికెడు పంచదార కలిపి నోట్లో వేసుకోండి. ఉపశమనం ఉంటుంది. అల్లంలోని జింజెరాల్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. అల్లం గ్యాస్ట్రిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తుంది, జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కీలక పాత్ర పోషిస్తుంది.?

**తులసి..**

తులసిలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. తులసిలోని శోధనిరోధకగుణాలు, కార్మినేటివ్ గుణాలు ఎసిడిటీని తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. తులసి టీ, తులసి ఆకులు తీసుకుంటే.. యాసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. తాజా తులసి ఆకులను నమిలితే.. కడుపులో యాసిడ్ రిఫ్లేక్స్ సమస్య దూరం అవుతుంది. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడమే కాదు.. రోగునిరోధక శక్తిని పనితీరును మెరుగుపరుస్తాయి.

**అతిమధురం..**

అతిమధురంలో.. శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది యాసిడ్ కారణంగా విసుగు చెందిన కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తుంది. లైకోరైస్ రూట్‌ను సప్లిమెంట్‌గా తీసుకోవచ్చు, టీగానూ తీసుకోవచ్చు.

# సమిష్టిగా పనిచేద్దాం.. టీడీపీని గెలిపిద్దాం: స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: సమయం లేదు మిత్రమా, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి టిడిపి పార్టీ విజయాన్ని కృషి చేయాలని కొండేపి ఎమ్మెల్యే, కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రమైన టంగుటూరులోని పురం సెంటర్లో ఏర్పాటు చేసిన మండల టిడిపి కార్యాలయాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి వైకాపా ప్రభుత్వాన్ని తరిమికొట్టి, టిడిపి అధికారంలోకి వచ్చేలాగా పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం మోపి ప్రజలను అనేక ఇబ్బందుల గురిచేసిందని, అలాంటి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో తరిమికొ ట్టాలని తెలిపారు. టిడిపి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్ధులకు 4000 పింఛన్లు, కుటుంబానికి సంవత్సరాని కి మూడు సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతోపాటు వైకాపా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు కంటే అధికమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా వచ్చే లబ్ధి నేరుగా లబ్ధిదారుల కుటుంబాల బ్యాంకు ఖాతాలో జంషనున్నట్లు తెలిపారు. వైకాపా ఇచ్చిన మేనిఫెస్టో ప్రజలు తిరస్కరించారని తెలిపారు. టిడిపి మేనిఫెస్టో పై ప్రజలలో ఆదరణ పెరిగిందని రానున్న ఎన్నికలలో వచ్చేది టిడిపి అని ఆయన తెలిపారు. రానున్న సార్వ త్రిక ఎన్నికలలో కొండేపి టిడిపి ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ స్వామి కార్యకర్తలకు నాయకులకు పిలిపించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మద్దిరాల మమత, నాయకులు కామని వెంకట్రావు, మక్కిన కోటేశ్వరరావు, కుందేటి వెంకట్రావు, ములకలపల్లి శ్రీనివాసరావు, ఉన్నం వెంకటేశ్వర్లు, రావి బ్రహ్మయ్య, యజమాని, మహిళ నాయకురాళ్లు మక్కిన పద్మ, తోకల భారతి, కురుకుంట్ల స్నేహలత, పలువురు నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశీర్వాద సభకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలో గురువారం జరిగిన మాదిగల ఆశీర్వాద సభ పామూరు బస్టాండ్ సెంటర్లో నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు హనుమంతునిపాడు మండల నాయకుడు రావినూతల కోటయ్య అధ్యక్షతన హనుమంతునిపాడు మండల ఉపసర్పంచ్ కత్తి కిషోర్ ఆధ్వర్యంలో మాదిగ ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ మాట్లాడుతూ రిజర్వేషన్ వర్గీకరణ జరగాలంటే కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే చంద్రబాబు నాయుడు ఏ,బి,సి,డి వర్గీకరణ చేసి మాదిగల పక్షపాతిగా నిలిచారు మాదిగల హక్కుల కోసం తమ వంతు కృషి చేశారని అలాగే నరేంద్ర మోడీ మాదిగల కోసం ప్రత్యేక కమిటీని వేసి ఏ,బి,సి,డి వర్గీకరణకు కట్టుబడి ఉన్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని మాదిగలందరూ కలిసికట్టుగా కూటమి అభ్యర్థిని గెలిపించుకొని తీరాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలి: యక్కంటి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరిలో జరుగు వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని హనుమంతునిపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ ఎక్కడి శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మహిళలకు ఓటు హక్కుపై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు మహిళలతో ప్రత్యేక ఓటరు అవగాహన కార్యక్రమం జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి సంతనూతలపాడు రోణంకి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు స్వేచయితంగా వారి ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు, వృద్ధులకు వీల్ చైర్స్, పాలు ఇచ్చే తల్లులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును స్వేచ్ఛాయుతంగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందరు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మహిళా ఉద్యోగినీలు, మెప్మా మహిళలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతున్న అధికారులు

- భూపాల్ రెడ్డిపై అక్రమ కేసు
- ఓటమి భయంతోనే టిడిపి నేతలపై అక్రమ కేసులు
- సోమేపల్లి శ్రీను

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తడమే కొందరు అధికారులు పనిగా పెట్టుకున్నారని మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట రావు టిడిపి నాయకులు బీజ్జం సుబ్బారెడ్డి అన్నారు.నాయుడు పాలెం టిడిపి నేత, మాజీ సర్పంచ్ బద్రి భూపాల్ రెడ్డిపై అధికార పార్టీ నాయకులు అక్రమ కేసు పెట్టించారాని అన్నారు. గత నెల 17న మండలంలోని ఊళ్ళగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మి నగర్‌లో వై.సి.పి నాయకుడి ఇంట్లో 243కేసులు, ముండ్లమూరులోని ప్రభుత్వ వైన్ షాప్ వద్ద ఇన్నోవా కారులో 20 కేసులు మద్యం స్వాధీనం చేసుకొని మద్యంతోపాటు కారును కూడా సీజ్ చేశారు. అదే రోజు నాయుడు పాలెం గ్రామంలో పది కేసులు మద్యంను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు దర్శి సెబ్ కార్యాలయంలో జిల్లా ఎస్పి, సెబ్ అధికారులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మద్యం కేసు కు సంబంధించి 14 మంది పాత్ర దారులని వారిపై కేసు నమోదు చేశామని అడ్మిన్ ఎ.ఎస్.పి నాగేశ్వరరావు తెలిపారు. నాయుడు పాలెం గ్రామంలో వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి నాయుడు ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామంలో వైకాపా కు అనుకున్న స్థాయిలో స్పందన లేకపోవటంతో భూపాల్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేయించారాని టిడిపి నేతలు అంటున్నారు. బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఓటమి భయంతోనే తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు.

## మాగుంట, గొట్టిపాటి లక్ష్మిని గెలిపించాలని ప్రచారం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులో టిడిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. దర్శి ఎమెల్యే అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డిని గెలిపించాలని కోరారు.స్థానిక నాయకులే గడప గడపకి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు గురుంచి తెలియ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ముండ్లమూరులో గొట్టిపాటి హనుమంత రావు, నరసయ్య, టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనులు తెలియ చేస్తూ గ్రామంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకట రావు, ఎస్.సి నాయకులు గోపన బోయిన ఫిలిప్ రాజు, గోపనబోయిన శ్రీను, గుంటుపల్లి రంగనాయకులు, పేరా రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహించారు.

## పవన్ కళ్యాణ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శుక్రవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభ ఉండటంతో, ఒంగోలు రోడ్డులో హెచ్పి పెట్రోల్ బంకు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ఏర్పాట్లను గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాయుమార్గం ద్వారా గిద్దలూరు చేరుకొని అక్కడి నుండి జయరాం లాడ్జి వద్ద బహిరంగ సభలో పాల్గొంటారని, బహిరంగ సభలో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల నుండి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గొట్టిపాటి లక్ష్మి గెలుపే మన లక్ష్యం

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఎన్.డీ.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు యంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని దర్శి టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవి కుమార్ కోరారు. తాళ్లూరు మండలంలోని గంగవరం గ్రామంలో గోరంట్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ గొట్టిపాటి లక్ష్మి, మాగుంట శ్రీనివాస రెడ్డి గెలవటం ఖాయం అని అన్నారు. ఓటమి భయంతోనే కనీసం మహిళా అని చూడకుండా వైకాపా ఎమెల్యే అభ్యర్థి వాళ్ళ సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతోనే ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

## కోడెలను కలసిన టీడీపీ యువనేత కోటేశ్వరరావు



దర్శి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, స్పీకర్ కోడెల శివ ప్రసాద్ తనయుడు శివరాంను ముండ్లమూరు మండల టిడిపి యువ నేత కొర్రపాటి కోటేశ్వర రావు కలిశారు. దర్శి నియోజకవర్గంలో నేను కూడా ప్రచారంలో పాల్గొంటాని కోడెల శివరాం అన్నారు. చంద్రబాబు తీసుకు వచ్చిన ఐటి కంపెనీల వలన మాకు ఉద్యోగాలు వచ్చాయాని ఆయన ఋణం తీర్చుకోవటం కోసం మా గ్రామాల కు వచ్చామ్మని, ఆయన స్ఫూర్తితో మా గ్రామం అభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విజయానికి అందరు కృషి చేయాలని కోరారు.

## పవన్ కళ్యాణ్ రోడ్ షోను విజయవంతం చేయండి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు ఈనెల 3వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు రోడ్ షోలో పాల్గొనేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గిద్దలూరుకు వస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలలో ఉన్న జనసేన కార్యకర్తలతో పాటు టిడిపి, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొని ఈ రోడ్ షోను విజయవంతం చేయాలని అన్నారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని బలపరుస్తూ పార్టీ అధ్యక్షులు పవ న్ కళ్యాణ్ రోడ్ షోలో పాల్గొంటారని చెప్పారు.